18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 02 నవంబర్ 2024 | పేజీలు 16

# ఎన్డీఏ కూటమికి వరుణుడు ఆశీర్వదించాడు

**రాష్ట్రవ్యాప్తంగా చెరువులు పొంగిపొర్లుతున్నాయి**

**జల హారతిలో మంత్రి సత్య కుమార్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో వరుణ దేవుడు కూడా ఆశీర్వదించారని అందుకే చెరువులు వంకలు, పొంగి పొర్లుతున్నాయి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్తి కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు కమతం కాటమయ్యలతో కలిసి ధర్మవరం రేగాటిపల్లి చెరువులో జల హారతి కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గంగపూజ నిర్వహించి వరుణ దేవుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ అనంత ఉమ్మడి జిల్లా లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల చెరువులు కుంటలు చెక్ డ్యాములు పొంగిపొర్లుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వరుని దేవుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై

మిగతా 2లో

# ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

**తెల్ల రేషన్ కార్డుదారులందరికీ... నాలుగు నెలలకో సిలిండర్**

**తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు అర్హులు : కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులందరికీ నాలుగు నెలలకో సిలిండర్ చొప్పున ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం దీపం 2.0 పథకం కింద ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. ఉచిత సిలిండర్ పంపిణీ పథకం కార్యక్రమాన్ని తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా అధ్యక్షతన నిర్వహించగా విశిష్ట అతిధిగా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ హాజరు కాగా, ముఖ్య అతిథులుగా జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపాసంచాలకురాలు కుష్బూ కొఠారి, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, ఎంపీడీవో రవి ప్రసాద్, ఎంపీపీ వెలిగొండ నరసింహులు,తెదేపా నాయకులు రేగాటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, కేశవ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత విద్యార్థినుల చేత వందేమాతరం గీతాన్ని ఆలపించే అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరు దీపం 2.0 పథకానికి అర్హులని గుర్తు చేశారు. అక్టోబర్ 31 నుంచి మార్చి నెలాఖరులోగా ఒక దఫా సిలిండర్ ఉచితంగా పొందవచ్చు అన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రతి 4 నెలలకు ఒక సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. గ్యాస్ పంపిణీ చేసిన 48 గంటల్లో ఆ సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో సిలిండర్ ధర గరిష్టంగా రూ 876 ఉండగా అందులో కేంద్రం అందించే రాయితీ రూ 25 మినహా మిగిలిన రూ 851 మొత్తాన్ని సిలిండర్ అందిన 48 గంటల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇంధన సంస్థల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం తన బాధ్యతగా తీసుకుంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 17 వేల లబ్ధిదారులు ఉన్నట్లు, ఈ పథకం అమల్లో లబ్ధిదారులకు ఏమైనా సమస్యలు ఉంటే 1967 ( టోల్ ఫ్రీ నంబరు ) కు ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చని సూచించారు.దీపం 2.0 పథకాన్ని సజావుగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా గ్రామాలల్లో రోడ్డు నిర్మాణాలు పూర్తిచేసి గ్రామీణుల ఇబ్బందులు తొలగించనున్నట్లు చెప్పారు. కంకర తేలిన రహదారులకు త్వరలో మరమ్మత్తు పనులు చేపట్టి గుంతలు లేని రోడ్లు గా వాటి రూపు రేఖలు మారుస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో అనంత జిల్లా మొదటి స్థానంలో ఉన్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు తమ సమస్యలను వీలైనంతలో మండల స్థాయిలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల ద్వారా వచ్చే రూ 2500 ఇంటి అవసరాలకు ఉపయోగపడుతుందని, దీపం పథకం ద్వారా మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని

మిగతా 2లో



# గ్యాస్ సిలిండర్ తెచ్చింది చంద్రబాబే..

**ఆ రోజు దీపం పథకంతో మహిళలకు పొగ నుంచి విముక్తి కల్గించారు...**

**ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత...**

**రామగిరి మేజర్ న్యూస్:** ఒకప్పుడు కట్టెల పొయ్యిలతో మహిళలు పడుతున్నఇబ్బందులు గమనించి.. పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్లు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో అట్టహాసంగ ఈ పథకాన్ని ప్రారంభించారు. తాజాగా గ్యాస్ బుక్ చేసుకున్న మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు

మిగతా 3లో



# కర్పూరం ఫ్యాక్టరీలో ప్రమాదం

**ఆరుగురు కార్మికుల పరిస్థితి విషమం**

**నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం సమీపంలోని గార్లదిన్నె మండలం లోలూరు క్రాస్ వద్ద ఉన్న కర్పూరం పరిశ్రమలో ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం సాయంత్రం పరిశ్రమలోని రియాక్టర్స్ ను శుభ్రం చేస్తున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. రియాక్టర్స్ ను శుభ్రం

మిగతా 03

# గన్ మిస్ ఫైర్

**తప్పిన పెను ప్రమాదం**

**జిల్లా కలెక్టరేట్ లో ఘటన**

**ఏఆర్ కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని జిల్లా కలెక్టరేట్ లో ఉన్న జిల్లా ట్రెజరీ కార్యాలయం వద్ద విధులు నిర్వహిస్తున్న ఏ ఆర్ కానిస్టేబుల్ గన్ మిస్ ఫైర్ అవ్వడంతో ఏ ఆర్ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. తన విధులలో భాగంగా ఏఆర్ కానిస్టేబుల్ సుబ్బరాజు ఉదయం తన గన్ ను శుభ్రం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా గన్ మిస్ ఫైర్ అవ్వడంతో బుల్లెట్ అతని ఛాతిలో నుంచి దూసుకెళ్లింది. దీంతో తీవ్ర రక్తస్రావంతో అతను అక్కడే పడిపోయాడు. దీంతో గమనించిన తోటి కానిస్టేబుళ్లు అతనిని హుటాహుటిన అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి ఒక్కసారిగా మిస్ ఫైర్ అవ్వడంతో అతని ఛాతిలో నుంచి బుల్లెట్ వీపుపై నుంచి బయటికి వచ్చింది. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తన విధులలో భాగంగా గన్ ను శుభ్రం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా బుల్లెట్ దూసుకు రావడంతో ఈ ప్రమాదం జరిగింది. గుండెకు తగిలి ఉంటే ప్రాణాపాయం ఉండేదని అతనిని పరీక్షించిన వైద్యులు తెలియజేశారు.

**డీఎస్పీ విచారణ**

నగరంలోని జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం ఉదయం చోటు చేసుకున్న గన్ మిస్ ఫైర్ సంఘటనకు సంబంధించి అనంతపురం టౌన్ డిఎస్పి శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకొని విచారణ చేపట్టారు. గన్ మిస్ ఫైర్ జరగడానికి గల కారణాలను ఆయన విచారించారు. పూర్తి వివరాలను వన్ టౌన్ పోలీసులు

మిగతా 03



# నగరంలో భారీ అగ్ని ప్రమాదం

**పదిలక్షల ఆస్తి నష్టం**

**నగరంలోని రమణ రమేష్ థియేటర్ వద్ద ఘటన**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరు లో ఉన్న రమణా రమేష్ థియేటర్ వద్ద గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న గోనె సచుల ఫ్యాక్టరీలో గురువారం రాత్రి ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో పెద్ద ఎత్తున అగ్ని కీలలు ఎగిసిపడి పెను ప్రమాదం సృష్టించాయి. దీంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. గోనెసంచిల గోడౌన్లో ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో అందులో ఉన్న

మిగతా 03



## సాయి విజ్ఞాన్ పాఠశాలలో తెలుగు అవతరణ దినోత్సవ సంబరాలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాలలో శుక్రవారం తెలుగు రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య రామ్ హాజరయ్యారు. భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి రాష్ట్రమని విద్యార్థులకు తెలిపారు. తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ.. మన సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తెలుగుతల్లి వేషధారణలో ఎంతగానో ఆకట్టుకున్నారు.

## పింఛన్ పంపిణీని పరిశీలించిన ఎంపీడీవో యోగానంద రెడ్డి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో యోగానందరెడ్డి శుక్రవారం పరిశీలించారు. మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పింఛన్ పంపిణీని గ్రామ సచివాలయ అధికారులతో కలిసి అడిగి తెలుసుకున్నారు. పింఛన్ పంపిణీలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉదయం 7:25 వరకు 38.53% పింఛన్ పంపిణీ పూర్తయినట్లు తెలిపారు.

## ఓబుళాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు.



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులాపురం సమీపంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శుక్రవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు ఆలయంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారుకు కుంకుమార్చన, గంగ పూజ, గోపూజ, ప్రత్యేక అభిషేకాలు హెూమాలు నిర్వ హించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు స్వా మి తెలిపారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నసంతార్పణ ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి.. ఎంపీడీవో



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని కల్లూరు గ్రామంలోని సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో యోగానంద రెడ్డి .ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను సైతం తనిఖీ చేసి, గ్రామంలోని సమస్యలను సచివాల సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా సచివాలయ సిబ్బంది ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని సూచించారు.

## ఎన్డీఏ కూటమికి వరుణుడు ఆశీర్వదించారు

▸▸ మొదటి పేజీ తరువాయి



మెండుగా ఉండటం వల్లనే జిల్లా నీటితో కలకలాడుతుందన్నారు. చెరువు లు కుంటలు నిండడం వల్ల అటు సాగు తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పోయిందన్నారు. రైతులందరూ తమ పొలాలను సాగు నీకు తెచ్చి వివిధ పంటలను పండించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ తో పాటు టిడిపి నాయకులు మహేష్ చౌదరి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, టిడిపి మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, ముచ్చురామి కృష్ణ, రాఘవరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పది - ఎస్సై

### గర్భిణీలకు ఉచిత భోజన సౌకర్యం

**గుత్తి, మేజర్ న్యూస్ :** అన్ని దానాల్లో కల్ల అన్నదానం ఎంతో గొప్పదని ఏస్ఐ సురేష్ బాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో శుక్రవారం శ్రీపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చంద్రయ్య ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిలుగా గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, గుత్తి ఎస్ఐ సురేష్ బాబు, యంపిడిఓ ప్రభాకర్, హస్పిటల్ సూపరింటెండెంట్ యల్లప్ప హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అమ్మ శారదామ్మ, సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి సతీమణి త్రివేణి జ్ఞానపకార్థం ప్రతి శుక్రవారం గర్భవతులకు అన్నదాన కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు కొనసాగిస్తుండటం హర్షనీయమని పేర్కొన్నారు. అనంతరం చంద్రయ్యకు గుమ్మనూరు నారాయణ పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఇంత మంచి కార్యాక్రమానికి మందుకు వచ్చిన చంద్రయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ



అద్యక్షులు యంకే చౌధరి, మండల కన్వీనర్ బర్ధివలి, టిడిపి నాయకులు దిల్కాశీనా, చికెన్ శీనా, ప్రతాప్, రమేష్ గోవర్ధన్ గౌడ్, పల్లాసాంబశివ యాధవ్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ రావు, శ్రీనివాస్ యాదవ్, తిమ్మప్ప, నాగరాజు, కిట్ట, ఏపిఓ మద్దిలేటి, రామాంజి, పులికొండ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట స్థాయి ఖోఖో పోటీలకు రాప్తాడు విద్యార్థులు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడు విద్యార్థులు జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన కోకో క్రీడా ఎంపికలలో అండర్ 17 విభాగంలో భవిత, నందకిషోర్ అండర్ 14 విభాగంలో తరుణ్ ప్రవీణ్ దేవేంద్ర పూర్ణ చందు ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి రాజశేఖర్ రెడ్డి ఎం. కేశవమూర్తి తెలియజేశారు. అండర్ 17 విభాగంలో ఎంపికైన వారు అనకాపల్లి జిల్లాలోని అండర్ 14 విభాగంలో ఎంపికైన వారు పల్నాడు జిల్లాలోని మన జిల్లా కోకో జట్టు తరపున పాల్గొంటారని వారు తెలియజేశారు. క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .సాంబశివ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నరసింహులు, కేశవయ్య,నల్లప్ప, అర్షద్ , రోజరమణి, జయలక్ష్మి మరియు సీనియర్ క్రీడాకారులు ఆదినారాయణ, తరుణ్, చైతన్య ,నాగేష్, క్రీడాకారులను అభినందించారు.

## పింఛన్లు పంపిణీ



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఏన్టీఆర్ భరోసా పథకం క్రింద లబ్ధిదారులకు ప్రతి నెల 1వ తేదిన పించన్లదారలకు ప్రభుత్వం పించన్లు పంపిణీలో భాగంగా శుక్రవారం పట్టణంతో పాటు గ్రామీణా ప్రాంతాల్లో పంపిణీ కొనసాగింది. పట్టణంలో ని 2వ వార్డు బండగేరి నందు దయాలసిస్ అనారోగ్యంతో ఉన్న నాగభూషణం కు ఇంచార్జ్ విర్ఓ నాగరాజు రూ.15000ల పించను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత సిలిండర్

### - కూడేరు సర్పంచ్ లలితమ్మ

**ఉచిత సిలిండర్లను పంపిణీ చేసిన మండల టిడిపి నాయకులు, మండల అధికారులు**



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో ఉచిత సిలిండర్ల పంపిణీ శుక్రవారం కూడేరు సర్పంచ్ లలితమ్మ మండల టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూడేరు సర్పంచ్ లలితమ్మ మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత సిలిండర్ కూటమి ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ మహిళల యొక్క కష్టాలను చూసి తెలుగుదేశం ప్రభుత్వం మూడు ఉచిత సిలిండర్ లను ఇస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, రీ సర్వే డిటి ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ రమాదేవి, టిడిపి మండల కన్వీనర్ మురళి, మండల సీనియర్ నాయకులు జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేశు, బొమ్మయ్య, నారాయణస్వామి, వెంకటేష్ యాదవ్, గ్యాస్ శివ, అంకె బీమా, రాయమ్మ వెంకటేశు, వై ధనుంజయ, చిన్న ఈశ్వరయ్య, ఆశ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

▸▸ మొదటి పేజీ తరువాయి



జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారిని, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాల కురాలు కుష్బూ కొఠారి తెలిపారు.ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని చంద్రబాబు తీసుకురావడం మహిళలు తమ అదృష్టంగా భావించాలని తెదేపా నాయకులు రేగాటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, కేశవ నాయక్ తెలిపారు. మహిళా లబ్ధిదారులకు నమూనా గ్యాస్ సిలిండర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తన చేతిలో మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, ఆర్ఐ రామకృష్ణ, విఆర్ఓ పెన్నోబునేష్, తెదేపా నాయకులు మాజీ సర్పంచులు బోధపాటి గోవిందప్ప, మోపిడి గోవిందు, మాజీ ఎంపీపీ సుంకు రత్నమ్మ, మాదినేని రామాంజనేయులు పాల్గొన్నారు.

## లక్ష్మి మృతికి కన్వీనర్ శ్రీరాములు సంతాపం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం భైరవానితిప్ప గ్రామానికి చెందిన వడ్డే రాజన్న పద్మక్క దంపతుల కుమార్తె వి లక్ష్మి గత కొంతకాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్ సంబంధిత సమస్యతో బాధపడుతూ బెంగళూరు నారాయణ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి లక్ష్మీ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మి అంత్యక్రియలు కోసం కన్వీనర్ శ్రీరాములు రూ.10వేలు, శెట్టురు మండలం మంగంపల్లి కుబేర యాదవ్ రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు.

## ఇప్పేరులో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల పర్యటన

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మం డల వ్యాప్తంగా రైతులు 2024, సంవత్సరం యందు ఖరీఫ్ సీజన్లో వర్షాధారం ద్వారా కంది పంటను 3700 హెక్టార్ల విస్తీర్ణంలోనూ మండలంలోని ఇప్పేరు గ్రామంలో 300 హెక్టర్లో కంది పంటను సాగు చేశార్ను రైతులు ప్రధానంగా ఏపీ సీడ్స్ సంస్థ సరఫరా చేసిన ఎల్ఆర్జి –52, ఇతర ప్రాంతాల నుండి సేకరించిన లేపాక్షి పింక్ ఇతర స్థానిక కంది రకాలను రైతులు సాగు చేయడం జరుగుతున్నది. పేరు గ్రామంలో సాగులో ఉన్న కంది పంటను శుక్రవారం వ్యవసాయ పరిశోధన స్థానం రేకులకుంట శాస్త్రవేత్తలు డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ నటరాజులు పర్యటించార్ను శాస్త్రవేత్తల పరిశీలనలో మారుకా మచ్చల పురుగు మరియు పచ్చపురుగు ఉధృతిని గమనించి రైతులకు సస్యరక్షణ సంబంధించిన సూచనలు సలహాలు తెలియజేశారు. పూత దశలో మారుకం మచ్చల పురుగు కనిపిస్తే లీటర్ 0.3 మిల్లి, స్పైనోసార్ లేదా 0.4 గ్రామ్స్ ఇమామ్ బెంజోమ్ట్ లేదా 0.3 మిల్లి క్లోరంట్రా నిలిప్రోలు మందు ద్రావణాన్ని మొక్కలు బాగా తడిచేలాగా పిచికారి చేయాలని రైతులకు సూచనలు ఇచ్చారు. అలాగే శనగపచ్చ పురుగు లేతకాయ పూత దశలో ఆశించినప్పుడు నష్ట పరిస్థితి స్థాయి బట్టి, 0.5 గ్రాముల ఇమామెక్టిన్ బెంజాయత్ లేదా 0.3 మిల్లి కోరంట్రా నిలిప్రోలు మందు ద్రావణాన్ని పిచికారి చేయాలని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, రైతు సేవా కేంద్రం ఎంపీఈఓ శ్రీలత, కందిపంట సాగుచేసిన గ్రామ రైతులు పాల్గొన్నారు.



## మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాల అసోసియేషన్ ఎన్నిక



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామం నందు స్థానిక శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ ఆగ్రో సెంటర్ నందు మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణాల అసోసియేషన్ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా 11 ఎరువుల దుకాణాలు యజమానులు ఈ ఎన్నికలలో పాల్గొని ఎన్నికలు నిర్వహించగా మండల గౌరవ అధ్యక్షులుగా గురు శ్రీ ఫర్టిలైజర్స్ యజమాని శివశంకర్ ను, మండల అధ్యక్షులుగా శ్రీ వెంకటేశ్వర ఆగ్రో సెంటర్ యజమాని కె .హేమనాథను ఉపాధ్యక్షులుగా వై. లాల్ స్వామి(బెలుగుప్ప), కార్యదర్శిగా రాజశేఖర్ (గుండ్లపల్లి) సహాయ కార్యదర్శిగా అనిల్ కుమార్ (గంగవరం) కార్యదర్శిగా డి ధనంజయ (బెలుగుప్ప) సభ్యులుగా రాము (కాలువపల్లి) అనిల్ కుమార్ (జీడిపల్లి) ఏర్రిస్వామి (గుండ్లపల్లి) అరుణ్ కుమార్ (గుండ్లపల్లి)శ్రావణ్ కుమార్ (గంగవరం) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు సభ్యులు మాట్లాడుతూ ఇప్పుడున్న వ్యాపారాలలో ఎరువులు దుకాణం నిర్వహించుట అతి కష్టంగా ఉందని పెట్టుబడులెక్కువ లాభాలు తక్కువైనా రైతుల శ్రేయస్సుకోసం దుకాణాలు నడుపుతున్నామని, రైతులకు నాణ్యమైన ఎరువులను రసాయనిక మందులను అందించి రైతు శ్రేయస్సు కోసం పాటుపడతామని తెలిపారు అలాగే పట్టణాలకు మండలాలకు రసాయన మందులు ధరలు వ్యత్యాసం ఉంటుందని, పట్టణాలలో ఎక్కువ గా ఎరువులను రసాయనాల మందులను కొనుగోలు చేస్తే ధరలు తక్కువ పడతాయని వారు తక్కువ ధరలకు అమ్మగలరని మండలలు, గ్రామాలలో తక్కువ మోతాదులో రసాయన మందులు కొనడంతో మాకు కొంచెం ఎక్కువ ధరలు పడతాయని పట్టణాలకు పల్లెలకు కొంత వ్యత్యాసం ఉంటుందని ఈది రైతులు గ్రహించాలని తెలిపారు అంతేగాని ఎమ్మార్పీ రేట్లు కన్నా ఎక్కువగా అమ్మడం లేదని నాణ్యమైన మందులనే దుకాణాల్లో అమ్ముతున్నామని తెలిపారు.

## మిరప రైతులకు గోద్రెజ్ రాషీన్ బాన్ భరోసా..




అనంతపురం విద్య మేజర్ న్యూస్: మిరప మొక్కలో కీలకమైన ఆర్థిక భాగమైనందున మిరప సాగులో పువ్వులు విజయానికి అత్యంత కీలకం. ఈ కీలకమైన వాస్తవాన్ని గుర్తించి, ఈ కీలకమైన మొక్కల నిర్మాణాలను రక్షించే శాస్త్రీయ పరిష్కారాలను రైతులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. పూత సమయం అంటే రాషిన్బాన్ సమయం అని జిఏవిఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్ కె రాజవేలు పేర్కొన్నారు. ఈ రోజు మిరప రైతులు తమ పంట ఎదుగుదల పరంగా సరైన సమయంలో సరైన పోషకాలను అందేలా చూసుకోవాల్సి ఉంది. అదే సమయంలో భూసారం కోల్పోకుండా (అబియోటిక్) చూసుకోవాలి. పురుగుమందుల అశాస్త్రీయ కలయికలు పంటలను మరియు పర్యావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇది పంట దిగుబడిని ప్రభావితం చేయడమే కాకుండా వారి పొలాల సున్నితమైన పర్యావరణ సమతుల్యతను కూడా దెబ్బతీస్తుంది. ఈ సమస్యలను రాషిన్బాన్ పరిష్కరిస్తుంది. పంట నాటిన 45-75 రోజుల వద్ద రాషిన్బాన్ ఉపయోగించినప్పుడు, సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది ఒక సారి వినియోగిస్తేనే తామర పురుగు (త్రిప్స్), లెపిడోప్టెరాన్స్, పచ్చ దోమ ( హాప్పర్స్), నల్లి (మైట్స్)తో సహా అనేక రకాల కీటకాలను నాశనం చేస్తుంది. ఇది రైతులకు సమయం మరియు కృషిని ఆదా చేస్తుంది, వారి పంట యొక్క ఆర్థిక విలువను కాపాడుతుందన్నారు.

## నగరంలో భారీ అగ్ని ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి

రూ. 10 లక్షల విలువైన గోనె సంచులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో యజమాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం పండుగ సందర్భంగా 6 గంటలకు తన షాపును బందు చేసి వెళ్లి పోయినట్లు యజమాని తెలిపారు. అయితే ప్రమాదం ఎలా జరిగింది అనే విషయం తనకు తెలియదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. సంఘటనకు సంబంధించి వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కర్పూరం ఫ్యాక్టరీలో ప్రమాదం





▸▸ మొదటి పేజీ తరువాయి

చేస్తున్న సమయంలో ఆక్సిజన్ అందకపో వడంతో 6 మంది కార్మికులకు తీవ్ర అస్వస్థత కు గురయ్యారు. వారికి సకాలంలో ఆక్సిజన్ అందకపోవడంతో వారి పరిస్థితి పూర్తిగా విష మించింది. ఈ ప్రమాదంలో పరిశ్రమలో పని చేస్తున్న కృష్ణ, సోహారాయ్, హరినాథ్ బాబు, లక్ష్మీనారాయణ, నాగేంద్రప్రసాద్, ఓబులేసు అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు సమాచారం అందింది. అయితే వీరిని నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వారిలో 6 మంది పరిస్థితి కూడా అత్యంత విషమంగా ఉందని తెలియజేశారు. ఈ సంఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్యాస్ సిలిండర్ తెచ్చింది చంద్రబాబే..



▸▸ మొదటి పేజీ తరువాయి

అందించారు. ఇంటింటికి వెళ్లి గ్యాస్ సిలిండర్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఒకప్పుడు కట్టెల పొయ్యి పొగతో మహిళలు పడుతున్న కష్టాలు చూసి దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్స్ అందించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అలాగే మహిళలకు గ్యాస్ సిలిండర్ల ద్వారా ఆర్థిక భారం పడుతోందన్న కారణంతో.. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని ప్రకటించారని.. ఇచ్చిన మాట ప్రకారం దీపావళి కానుకగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి 2,684కోట్లు ఖర్చువుతోందన్నారు. ప్రస్తుతం గ్యాస్ ధర 876 రూపాయలు ఉండగా.. ఇందులో కేంద్రం 25రూపాయలు ఇస్తోందని.. 851 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. మీరు గ్యాస్ బుక్ చేసుకున్న 48గంటల్లో మీ అకౌంట్లోకి నేరుగా జమ అవుతుందని వివరించారు. అయితే గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు తొలగించడం వలన.. ఎంతో మంది టీడీపీ, బీజేపీ, జనసేన సానుభూతిపరులకు పథకాలు అందకుండా పోయాయన్నారు. నేటికీ వారికి రేషన్ కార్డులు లేక ఈ ప్రభుత్వంలో కూడా అన్యాయం జరుగుతోందన్నారు. పెంచిన పింఛన్లు అందడం లేదని.. అలాగే ప్రస్తుతం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు కూడా అందే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, మాజీ ఎంపీపీ పరందాన యాదవ్, గుర్రం శ్రీనివాసులు, విశ్వనాథ్, పేపర్ శ్రీనివాసులు, వై సురేష్, చిత్తరంజన్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గన్ మిస్ ఫైర్

▸▸ మొదటి పేజీ తరువాయి



సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. అతనికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

### కానిస్టేబుల్ కి విజయవంతంగా శస్త్ర చికిత్స

గన్ మిస్ ఫైర్ ఘటనలో గాయపడిన ఏ ఆర్ కానిస్టేబుల్ సుబ్బరాజుకు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం శస్త్ర చికిత్స వైద్య బృందం శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, శస్త్ర చికిత్స విభాగం హెచ్ఓడి డాక్టర్ రామస్వామి నాయక్ నేతృత్వంలో శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. జరిగిన ఘటన లో కానిస్టేబుల్ దేహం లో నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది. దీంతో అతని శరీరం లోని కణాల్లో రక్తస్రావం అవుతుంది అని వైద్యులు నిర్ధారించారు. అతనికి శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా చికిత్సను పూర్తి చేశారు. వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఉచిత డీఎస్సీ కోచింగ్ పునఃప్రారంభం

**- రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు**



రాయదుర్గం, మేజర్ న్యూస్ : అర్హత కలిగిన నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఒక వరంగా ప్రారంభించిన డీఎస్సీ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని టెట్ పరీక్షల కారణంగా నెలరోజుల పాటు వాయిదా వేశామని మరల నవంబర్ మూడో తేదీ న డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ పునఃప్రారంభిస్తున్నామని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఉచిత శిక్షణ కార్యక్రమానికి హాజరైన నిరుద్యోగుల కంటే ఇప్పుడు ఎక్కువ మంది నిరుద్యోగులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పట్టణ శివారు ప్రాంతం ఉడే గోళం టెస్టల్ పార్క్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. అత్యంత ప్రతిభావంతులైన శిక్షకులను సుదూర ప్రాంతాల నుంచి రప్పించి శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయ నిరుద్యోగి ఉచిత డీఎస్సీ శిక్షణ ను వినియోగించుకోవాలని కోరారు.

## కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి కోన ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ యందు శుక్రవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నిర్మూలన భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము తదితర లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పించి అనంతరం విద్యార్థులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్ర, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు చిన్న పెద్దన్న, ఏస్తేరు రాణి, ఆశా కార్యకర్త, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారి మృతి



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి వేములపాడు గ్రామం రియల్ ఎస్టేట్ వ్యాపారి మహమ్మద్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గురు వారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కర్నూల్ వైపు నుండి వేములపాడు గ్రామానికి కుటుంబ సభ్యులతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా ప్యాపిలి మండలం పో దొడ్డి గ్రామ సమీపము నందు ప్రమాదము జరిగినట్లు, అందులో మహమ్మద్ తోపాటు భార్యకు గాయాలైనట్లు, ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రి నందు మెరుగైన చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

## ఒరిజనల్ డాక్యుమెంట్లు పోయినవి

తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలం కిష్టపాడు గ్రామానికి చెందిన సవాల్ రామకృష్ణ తండ్రి వెంకటరాముడుకి సంబంధించిన ప్లాట్(స్థలం) 29-01-2015 సంవత్సరంలో గుత్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేయబడినది. అయితే హక్కుదారునిగా ఉన్న డాక్యుమెంట్ నెంబర్ 338/2015 సంబంధించిన డాక్యుమెంట్లు గత నేల క్రితం 10వ తేదిన పనిపై రెవిన్యూ కార్యాలయానికి ఆటోలో వెళ్లి వస్తుండగా కనిపించకుండా పోయినవి. ఎంత వెదికినా కనపడటం లేదు. సంబందిత డాక్యుమెంట్లు ఏవరికైనా దోరికనచో వారు సెల్ 6281830880 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయగలరు.

## అర్బన్ నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న నాయకులు



### 50డివిజన్లు, 4పంచాయతీల్లో 95శాతం వరకు పింఛన్ల పంపిణీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ సాగింది. ఒకటవ తేదిన ఉదయాన్నే తలుపు తట్టి పింఛన్లు అందించారు. నియోజక వర్గంలోని 50డివిజన్లతో పాటు నాలుగు పంచాయతీల పరిధిలో పింఛన్ల పంపిణీ జోరుగా సాగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు టీడీపీ శ్రేణులంతా వాడవాడలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సచివాలయ సిబ్బందితో కలసి పింఛన్లు పంపిణీలో పాల్గొన్నారు. మరోవైపు జనసేన, బీజేపీ నాయకులు కూడా పలు కాలనీల్లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీ పకడ్బందీగా సాగిందన్నారు. పింఛన్ అందుకుంటున్న ప్రతి ఒక్కరిలో సంతోషం కనిపిస్తోందన్నారు. ఎక్కడా పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం మాది అన్నారు.

## విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు జోహార్లు...

### కొవ్వొత్తులతో అమర వీరులకు ఘనంగా నివాళు లర్పించిన జిల్లా పోలీసు యంత్రాంగం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో ఘనంగా నివళులర్పించిన జిల్లా పోలీసు యంత్రాంగం. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు... పోలీసు అమరవీరుల సంస్మరణ ఉత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ వద్ద ప్రారంభమై సుభాష్ రోడ్డు మీదుగా సప్తగిరి కూడలికి చేరుకుని అక్కడ ఉన్న పోలీసు అమర వీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర డిజిపి, రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన మా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించడం జరిగిందని పేర్కొన్నారు. అక్టోబర్ 21వ తేది నుంచి జిల్లాలో అమర వీరుల స్మారకోత్సవాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా... జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాలు, వ్యాస రచన పోటీలు, ఉచిత వైద్య శిబిరాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాముడు, ఆర్ ఎస్ ఐ మగ్బుల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, పెద్దమ్మ తల్లి ఆలయాలలో శుక్రవారం ఎంపీపీ దంపతులు బొంబాయి ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని, ఆమావ్య సందర్బంగా ఈ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ లక్ష్మీ చేన్నకేశవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్‌పై హెడ్ కానిస్టేబుల్ జులుం..

### డబ్బులు ఇవ్వలేదని చితకబాదిన రఫీ..

### మనస్థాపంతో పురుగుల మందు తాగిన ఆటో డ్రైవర్ శివ...

### జిల్లా ఎస్పీ చర్యలు తీసుకుంటారా..?

**తాడిపత్రి రూరల్ మేజర్ న్యూస్**

తాడపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు పోలీసుల జలం అధికమైందని పలువురు వాపోతున్నారు. ఇదే పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రఫీ వ్యవహారం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. తాడిపత్రి రూరల్ పరిధిలోని పాతకోట కాలనీ తాడిపత్రి టౌన్ చెందిన ఆటో డ్రైవర్ శివ ఆటోలో గురువారం రాత్రి వస్తుండగా స్థానిక కడప రోడ్డు అక్కనపల్లి క్రాస్ వద్ద రఫీ డబ్బులు డిమాండ్ చేశాడు. తాను ఎందుకు డబ్బులు ఇవ్వాలని శివ ప్రతిఘటించడంతో కోపోద్రిక్తుడైన హెడ్ కానిస్టేబుల్ రఫీ శివాను విచక్షణారహి తంగా చితకబాదాడు. దీంతో మనస్థాపానికి గురైన శివ శుక్రవారం బలవన్మరణానికి పాల్పడేందుకు పురుగుల మందు సేవించాడు. అతన్ని వెంటనే తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా..



మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు.

### అసలు ఎవరు ఈ రఫీ..?

క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో కొందరు కిందిస్థాయి పోలీసుల వ్యవహారం వల్ల ఆ శాఖ కే మాయని మచ్చ ఏర్పడుతోంది. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో మామూళ్ల మత్తుకు అలవాటు పడ్డ కొందరు పోలీసులు ఇక్కడి నుండి బదిలీపై వెళ్లేందుకు పెద్దగా ఆసక్తి చూపరు. ఇదే కోవకు చెందిన రఫీ గత 20 సంవత్సరాలుగా తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని పలు స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తూ వస్తున్నాడు. తాడిపత్రి ప్రాంతం రఫీ అక్రమ వసూళ్లకు పెట్టని కోటగా మారింది. ప్రభుత్వాలు మారిన అధికారులు మారినా హెడ్ కానిస్టేబుల్ రఫీ మాత్రం ఈ సబ్ డివిజన్ నుండి మారడం లేదు. పైపెచ్చు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఎవరైనా డబ్బులు ఇవ్వకపోతే చితకబాదడం ఇతనికి పరిపాటిగా మారిందని పోలీస్ వర్గాలే బాహాటంగా చెబుతుండడం గమనార్హం.

### జిల్లా ఎస్పీ స్పందించేరా..?

శాంతి భద్రతల సంరక్షణలో ఎంతో నిక్కచ్చిగా ఉండే జిల్లా ఎస్పీ జగదీష్ తన సొంత శాఖలో పోలీస్ వ్యవస్థకు మాయని మచ్చగా మారుతున్న హెడ్ కానిస్టేబుల్ రఫీ లాంటి సిబ్బంది విషయంలో ఉపేక్షిస్తారా.. ఉదాసీనంగా వదిలేస్తారా.. లేక నిక్కచ్చి అధికారిగా విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకుంటారా..?



### మహిళల అభ్యున్నతే

## కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు పట్టణం బీరప్ప సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన దీపం 2పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ మరియు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు మహిళలను దృష్టిలో పెట్టుకుని వారు పోయిన ప్రభుత్వంలో పడిన కష్టాలను స్వయంగా చూసి మహిళలు బాగుండాలి అనే ఉద్దేశ్యం తోనే సూపర్ సిక్స్ పథకంలో భాగంగా సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100రోజులు పైనే దీపావళి కానుక శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారని తెలిపారు. అదే విధంగా సూపర్ సిక్స్ లో చెప్పిన ప్రతి హామిని నెరవేరుస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ప్రారంభం..

### నేడు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో ఆకాశదీపం...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీక శుద్ధ పాడ్యమి శనివారం నుండి కార్తీక బహుళ్బార అమావాస్య డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం వరకు హెరీసూరు రామస్వామి చే ప్రతిష్ఠించ బడిన శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయములో కార్తీక మాస సందర్భంగా శ్రీ కాశీవిశ్వేశ్వరునికి లక్ష బిల్వార్చన, శతరుద్రీయము, లక్షదీపారాధన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమములు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రమేష్ బాబు తెలిపారు. అందులో భాగంగా నేటి సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తాదులెల్లరూ విచ్చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీవారి కృపకు పాత్రులు కాగలరని ఈవో విజ్ఞప్తి చేశారు.

## రాజేష్ బాబుకు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీలో డాక్టరేట్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** డి రాజేష్ బాబు కి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం లో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో పీహెచ్డీ డాక్టరేట్ డిగ్రీని అందించడం జరిగినది. ప్రొఫెసర్ బి సత్యనారాయణ ఆధ్వర్యంలో డి రాజేష్ బాబు పరిశోధన చేయడం జరిగినది. వీరి పరిశోధన అంశం "డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ మల్టీ లేయర్డ్ బై డైరెక్షనల్ ఎల్ ఎస్ టి ఎం నెట్వర్క్ మోడల్ ఫర్ స్టాక్ ప్రైస్ ప్రీడిక్షన్ బేస్డ్ ఆన్ టెక్నికల్ ఇండికేటర్ ఫీచర్స్ అండ్ ఇట్స్ పర్ఫార్మెన్స్ అనాలసిస్" ఈ పరిశోధన లో భాగంగా పలు అంతర్జాతీయ జాతీయ శీర్షికలు ప్రచురణ చేయబడినది. వీరి పరిశోధనకు సహకరించిన డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులకు మరియు స్కాలర్స్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగినది.

## ఉచిత గ్యాస్ పంపిణీ పథకం ద్వారా సిలిండర్లు పంపిణీ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్నికల్లో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా బుక్కరాయసముద్రం మండలంలో తహసిల్దార్ ఆఫీసు దగ్గర దీపావళి పండుగ కానుకగా, మహిళలకు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకాన్ని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి గ,జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు , మండల కన్వీనర్ అశోక్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుండి సీఎం చంద్రబాబు నాయుడు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ మహిళలకు అందించడానికి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో సల్మాన్ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచులు ఎస్ నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ అశోక్ కుమార్, కేశన్న, కార్యకర్తలు ప్రజలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

**సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా ప్రభుత్వం అడుగులు.**

**శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల.**



**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని స్థానిక శాసనసభ్యులు మరియు టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తెలిపారు. స్థానిక పట్టణంలో అమరాపురం బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా పేదలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పంపిణీ కార్యక్రమం శుక్రవారం వారు ఘనంగా ప్రారంభించారు. తొలుతగా కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే రాజు, గుండుమలకు ప్రజలు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల దిశగా దీపావళి కానుకగా ప్రజలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయాలంటే 21.30కోట్ల రూపాయలు ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని వారు గత ప్రభుత్వాన్ని విమర్శించారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తూ, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన మరియు ఇతర అంశాలు, రాష్ట్ర అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసే విధంగా సీఎం కృత నిశ్చయంతో ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే రాజు, గుండుమల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , మండల కన్వీనర్లు, మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు,క్లస్టరు యూనిట్ మరియు బూత్ ఇన్చార్జులు, కూట మీ నాయకులు, ప్రజలు , మహిళలు పాల్గొన్నారు.

## మాట ఇస్తే కట్టుబడి

# నడిచే ప్రభుత్వం

- మొదటి నెలే రూ. 7వేలు ఫించన్ అందించాం
- ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి తెదేపా ప్రభుత్వంలోనే
- ఇసుక, మద్యం, మట్టి మాఫియాతో జగన్మోహన్‌రెడ్డి దోచుకొన్నారు
- కొత్త వ్యక్తులను కాదు.. మీకు అండగా, మీ సంక్షేమం కోసం పాటపడే నాయకుడిని ఆదరించండి
- దీపం-2పథకం ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట




**కదిరి, మేజర్‌న్యూస్ :** మాట ఇస్తే కట్టుబడి నడిచే ప్రభుత్వమని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రాయచోటి రోడ్డులో ఉన్న సిరికల్చర్ యార్డులో కదిరి ఆర్డీఓ వివిఎస్ శ్మ అధ్యక్షతన ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా.. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందని, అన్ని వేగంగా అభివృద్దిలో ముఖ్యమంత్రి చంద్రబాబు దూసుకుపోతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి నెలలోనే వృద్దులకు ఫించన్లు రూ. 7వేలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేశారని, కానీ జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ యువతకుజాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా మాయ మాటలతో మోసం చేశారని మండిపడ్డారు. గతంలో అన్నా క్యాటింన్ల ద్వారా పేదలకు అన్నం పెడితే జగన్మోహన్‌రెడ్డి ఓర్చుకోలేక వాటిని మూసివేయించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పేదలకు అన్నం పెట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో మద్యపాన నిషేదం అమలు చేస్తామని చెప్పిన జగన్, మద్యం ధరలు పెంచి, వ్యాపారం చేశారని, అలాగే రాష్ట్రంలో ఇసుక, మట్టి, భూ కబ్జాలకు పాల్పడి దోచుకొన్నట్లు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ తీసుకురావడం జరిగిందని, రూ. 99కే క్వార్టర్ మద్యం ఇవ్వడం జరుగుతోందన్నారు. కదిరి నియోజకవర్గంలో కదిరి-హిందూపురం రహదారి పరిస్థితిని మీరు గత ఐదేళ్లలో చూశారని, మన ప్రభుత్వం వచ్చాక ఆ రోడ్డును పూర్తి చేసే బాధ్యత తీసుకొన్నట్లు తెలిపారు. నేడు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కుళ్యాణ్‌లు పిలుపు నివ్వడం జరిగిందని, నేడు నియోజకవర్గంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతోం దన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలోని రోడ్ల అధ్వాన స్థితిపై చూశారని, అందులో భాగంగా కదిరి నియోజకవర్గానికి సైతం రూ. 18కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి జరిగినా కూడా అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు మాత్రమే అన్నారు. నేడు మహిళల కోసం ఉచిత సిలెండర్ల పథకాన్ని అమలు చేస్తున్నారని, పేద మహిళలు అభివృద్ధి చెందాలన్నదే ముక్యమంత్రి ఆశయమన్నారు. కదిరి నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి జరిగిందంటే తెదేపా ప్రభుత్వ హయాంలోనే అని తెలిపారు. ముస్లిం సంక్షేమానికి దుకాన్‌మకాన్, దుల్హాన్, ఇమాం, మౌజన్లు వేతనాలు.. ఇలా అనేక పథకాలు అమలు చేశారన్నారు. రాబోవు రోజులలో కదిరి నియోజకవర్గంలోని యువతకు కదిరిలోనే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బయట నుంచి వచ్చే వక్తులను నమ్మవద్దని, మీకోసం బాధ్యతగా ఆలోచించి, మీ అభివృద్ధి, సంక్షేమం కోసం పాడుతున్న వారికి మద్దతు పలకాలని ఎమ్మెల్యే సూచించారు. రాబోవు రోజులలో రాష్ట్రాభివృద్ధితో పాటు పోలవరం పూర్తి, అవరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేద మహిళల కోసమే ఆలోచించి సూపర్‌సిక్స్ హామీల ప్రకటించి అమలు చేస్తున్నారని, రానున్న రోజులలో ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత గ్యాస్ సిలెండర్లు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు తెదేపా నాయకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించగా, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరై మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తెదేపా పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జ భైరవప్రసాద్, బీజేపీ నాయకులు తలుపుల గంగాధర్, తెదేపా నాయకులు కె.ఎస్. బహావుద్దీన్, కౌన్సిలర్లు, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎస్సై కాశీంకు వీడ్కోలు - ఎస్పీ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సాయంత్రం పదవీ విరమణ పొందిన ఎస్ఐ కాశీంను జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పెనుగొండ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కాశీం నిన్నటి రోజు పదవి విరమణ పొందారు. ఆయనకు శుక్రవారం సాయంత్రం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సన్మాన, ఆత్మీయ వీడ్కోల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విధి నిర్వహణలో పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ కొనియాడారు. పదవీ విరమణ పొందిన కాశీం దంపతులను ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏఆర్‌డిఎస్ పి విజయ్ కుమార్, ఏవో సుజాత, ఆర్ఐలు, వలి మహేష్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



## సిలిండర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సూపర్ సిక్స్ పథకంలో విభాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేపట్టగా నియోజవర్గ కేంద్రమైన పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూర లబ్ధిదారులకు సిలిండర్లను పంపిణీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని సాయి ఆరామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ అర్హులైన ప్రతి మహిళా ఉచితంగా దీపం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి బాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలలో రెండవ హామీ ఈ రోజు దీపం పథకాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు కట్టెల పొయ్యి మీద వంట చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించి మహిళల కోసం దీపం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు పుట్టపర్తి ఆర్డీవో అపర్ణ, మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, డిప్యూటీ తాసిల్దార్ కళ్యాణ్, ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ పంపిణీ నిర్వాహకులు రాజీవ్ పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ తొలగింపునకు వేలం పాట



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండల కేంద్రంలోని బసవ న వీధి ప్రాథమికపాఠశాల ప్రాంగణంలో ఉన్న శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ తొలగించడానికి సోమవారం 4.11.2024 ఉదయం 11 గంటలకు స్థానిక పంచాయతీ కార్యాలయం నందు వేలం ప్రకటన నిర్వహించడం జరుగుతుందని, కాబట్టి వేలంలో పాల్గొనేటువంటి అభ్యర్థులు పాల్గొనాలని గ్రామ పంచాయతీ సెక్రటరీ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన తెదేపా నాయకులు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని బాలసముద్రం గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్, మహిళలకు ఉచిత సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకం లో భాగంగా మహి ళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఏర్పడి నాలుగు నెలల లోని ప్రతి ఒక్క పింఛను దారుడుకి 4000 రూపాయలు చొప్పున ఒకటో తారీకు పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం ది అన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్య క్షుడు సోంపాలెం నాగభూషణ, బూత్ కన్వీనర్ శంకరప్ప, పెద్ద రెడ్డి, బొమ్మసాని సూర్యనారాయణ, తిమ్మరాజు, పీజీ ప్రవీణ్, తెలుగు యువత నాయకులు కిషోర్, కుమార్ గౌడ్ పులి కంటి నరసిం హులు, పులి మహేష్, సచివాలయం ఉద్యోగం విఆర్ఓ నజీర్ ,పంచాయతీ సెక్రెటరీ, అంజి, లోకేష్ గణేష్ రామాంజులు, వెంకటరమణ, వెంకటేశు, రాజు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ.. పర్యవేక్షించిన ఎంపీడీవో

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. సాంకేతిక లోపాలను కొద్దిపాటి ఆటంకం కలిగిన సమస్యను ప్రత్యేక శ్రద్ధతో ఎంపీ డీవో ఉన్నత అధికా రులు సహాయంతో పరిష్కరించారు. సిబ్బంది పనితీరును గమనించడానికి, పంపిణీ విధానాన్ని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఉదయం 5.30 నుండే సిబ్బందిని అప్రమత్తం చేస్తూ అన్ని గ్రామాలకు స్వయంగా వెళ్లి పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడుతూ సిబ్బం దికి ఉత్సాహం నింపారు. మండల స్థాయి అధికారులు స్వయంగా లబ్ధి దారుల అభిప్రాయాన్ని కనుక్కొని ఏమైనా సమస్యలు ఉన్నాయో అని సమయాన్ని కేటాయించడం ప్రతి ఒక్కరిని ఆప్యాయం గా పలకరించడం ఎంపీడీవో రఘునాథ్ గుప్తా వ్యవహారి శైలి వల్ల చాలా ఆనందం గా ఉన్నట్లు లబ్ధిదా రులు తెలియజేశారు.

# పొగ నుంచి విముక్తి కల్గించిన ఘనత బాబుదే!!

**-ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభోత్సవంలో మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే పరిటాల సునీత**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఒకప్పుడు కట్టెల పొయ్యిలతో మహిళలు పడుతున్నఇబ్బందులు గమనించి.. పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్లు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి సత్యకుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం ధర్మవరంలో అట్టహాసంగా ప్రారంభమైంది. మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, జనసేన నేత మధుసూదన్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తాజాగా గ్యాస్ బుక్ చేసుకున్న మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఒకప్పుడు కట్టెల పొయ్యి పొగతో మహిళలు పడుతున్న కష్టాలు చూసి దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్స్ అందించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అలాగే మహిళలకు గ్యాస్ సిలిండర్ల ద్వారా ఆర్థిక భారం పడుతోందన్న కారణంతో.. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని ప్రకటించారని.. ఇచ్చిన మాట ప్రకారం దీపావళి కానుకగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు తొలగించడం వలన.. ఎంతో మంది టీడీపీ, బీజేపీ, జనసేన సానుభూతిపరులకు పథకాలు అందకుండా పోయాయన్నారు. అందుకే రేషన్ కార్డులు మళ్లీ పునరుద్ధరించాలని మంత్రి సత్యకుమార్ కు పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని కచ్చితంగా సరి చేస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, భీమినేని ప్రసాద్ నాయుడు, బత్తలపల్లి కోటి సూర్య ప్రకాష్ బాబు, హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గోవింద చౌదరి టిడిపి పట్టణ అధ్యక్షులు పరిచే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సూపర్ సిక్స్ పథకాలు అమలు

**-పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి**





**గోరంట్ల, మేజర్న న్యూస్ :** ఎన్నికల సమయం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకలు ఒక్కొకటిగా అందజేస్తామని హామీమేరకు ప్రతి కుటుంబానికి అందజేస్తామని హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి తెలిపారు. అయన మండల పరిధిలోని మాలసముద్రం, జక్కస ముద్రం, భూదిలివాండ్లపల్లి ఎన్టీయర్ భరోసా పెన్షకన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పంపిణీ నే చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.అలాగే వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఎన్నికల సమయంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ తో పాటు సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి,ప్రతి గడపకు అందించడం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతోకూటమితో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం లో పరుగులు పెట్టించి ఆదర్శ వంత మైన రాష్టంగా తీర్చి దిద్దుపమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, మాజీ ఎంపీపీ నిమ్మల యువశేఖర్, మైనార్టీ యువ నాయకులు ఉమర్ ఖాన్, నీలకంఠ రెడ్డి, వెంకట రంగా రెడ్డి, నరేంద్ర రాయల్, చిన్న రాయల్, మైనార్టీ నాయకులు, పసుపులేటి శ్రీనివాసులు, కార్తీక్ యాదవ్, నరేష్, ఈశ్వరయ్య, కమలాకర్ రెడ్డి, కుమార్, రంగయ్య, రాము, నాగవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, అది రంగప్ప, ఆది నారాయణ, శీనా, ప్రశాంత్, సునీల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ఎంపీ బీకే పార్థసారథికి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.

### సంపద సృష్టించడం పథకాలు

# సజావుగా అమలు చేయడం చంద్రన్నకే సాధ్యం

**-ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమల కోసం సంపద సృష్టించి పథకాల సజావుగా అందించడం చంద్రన్న కే సాధ్యమని బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గం ఎమ్మార్వో కార్యాలయం నందు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సంపద సృష్టించడం సజావుగా పథకాలు అమలు చేయడం ఒక చంద్రబాబుకే సాధ్యంమని నాడు 25 ఏళ్ళ క్రితం దీపం పథకం పెట్టి, ప్రతి ఒక్కరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలో అమలులో భాగంగా ఇప్పుడు హామీ ఇచ్చినట్టు, దీపం-2 పథకం ద్వారా, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని, మన సత్యసాయి జిల్లాలో 5,36,289 మంది లబ్ది దారులకి అందచేస్తున్నామని తెలియజేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని, ఒక్క అవకాశం అంటూ వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారు. జగన్, చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైసీపీ ప్రభుత్వం ఆర్పేసింది. వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి సైకోకి ఐదేళ్లు పట్టిందని చంద్రబాబు మూడు వేల పెన్షన్ ను ఒకే ఒక్క సంతకంతో నాలుగు వేలు చేశారు. వైసిపి హయాంలో ఒక్క డిఎస్సీ వెయ్యలేదు. మనం 16,500 పోస్టులతో మెగా డిఎస్సి కి నోటిఫికేషన్ ఇచ్చామని, సంక్షేమానికి పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ దీపావళి సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు గ్యాస్ సీలిండర్ ఉచితంగా ఇస్తున్నాం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని మనం నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఆనందరావు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ 5 మండలాల ఎమ్మార్వోలు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**రామగిరి మేజర్ న్యూస్:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ, వెంకటాపురం కుంటిమద్ది పంచాయతీ, శ్రీహరిపురం గ్రామాల్లో ఆమె ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందించారు. అలాగే లబ్ధిదారులను అడిగి ఒకటవ తేది పింఛన్ అందిస్తారా.. ఇళ్ల వద్దకే వచ్చి ఇస్తున్నారా లేదా అని ఆరాతీశారు. లబ్ధిదారుల్లో పింఛన్ల పంపిణీ పై హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పనితీరు ఏంటి అని ప్రశ్నించే వారికి పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల్లో కనిపించే ఆనందమే చెబుతుందన్నారు. అర్హత ఉంటే చాలు..పార్టీలు చూడమని సునీత స్పష్టం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో ప్రజల్లో ఆనందం

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకొని ఆనందోత్సవాలలో ఉన్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాములయ్య కాలనీలో ఇంటి ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు ప్రతినెల పెన్షన్ దారులకు ఒకటవ తేదీనే పెన్షన్లు అందజేస్తున్నామని ప్రతి ఒక్క పెన్షన్ దారుడు ఆనంద ఉత్సవాలలో ఉన్నారని ప్రభుత్వం ఇంకా ఎన్నెన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, మున్సిపల్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీకు ఆలింగనంతో అభినందనలు

**- ఎమ్మెల్యే రాజు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజును గుర్తించి సముచితస్థానం కల్పించడానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి కృషి ఉందని ఆలింగనంతో ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కార్యదక్షతను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఎం.ఎస్ రాజుని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో పాలుపంచుకునేలా టిటిడి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా నియామకం పొందిన తరువాత అనంతపురం పట్టణంలోని హిందూపురం పార్లమెంటు సభ్యుల నివాసంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథిని ఆత్మీయ ఆలింగనం చేసుకొన్న ఎమ్ఎస్ రాజు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి..



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో గురువారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించుకున్నారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుగుణ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన్ను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ సుగుణ మాట్లాడుతూ స్వతంత్ర భారత మొదటి హోం మంత్రిగా దేశాన్ని ఏక ఖండంగా తీర్చిదిద్దిన సమైక్యవాది సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆమె విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి ప్రమీల, శాలిని, టిడిపి నాయకుడు నరసింహులు పాల్గొన్నారు.

## రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని డీఎల్ఆర్ కాలనీకి చెందిన హరేరామ్(48) శుక్రవారం రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు తెలిపినవివరాల మేరకు... హరేరామ్ రెండు సంవత్సరాలుగా పక్షపాత వ్యాధితో బాధపడుతూ మన స్థాపంచెంది డీఎల్ ఆర్ కాలనీ సమీపంలో రైల్వేట్రాక్ పై రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు హిందూపురం రైల్వేపోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృ తుడు ప్రైవేటు డ్రైవర్ పనిచేసేవాడు. మృతునికి భార్యఅశ్వర్ధమ్మ, ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు.

# అమర జీవి సేవలు చిరస్మరణీయం

### పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్, మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి తరానికి పొట్టి శ్రీరాములు చేసిన నిస్వార్థ సేవను ప్రతి విద్యార్థికి తెలియజేయాలని ఆయన ప్రాణ త్యాగం



వల్లనే ఈరోజు భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడి తెలుగు మాట్లాడే వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆయన సాధించిన విధానాన్ని పిల్లలకు తెలియజేయాలని, అమరజీవి సేవలు చిరస్మరణీయమని నిస్వార్థ సేవకుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు కి భారతరత్న ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు సేవలకు భారతరత్న ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వానికి తమ మద్దతుని తెలియజేయాలని, అదేవిధంగా రాష్ట్ర రాజధాని అమరావతిలో నిలువెత్తు పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని ఏర్పాటు చేసి స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నర్సాపల్లి నాగభూషణం తెలుగుదేశం పార్టీ నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి విరాళం



బుక్కపట్నం మేజర్ న్యూస్: బుక్కపట్నం మండల కేంద్రంలోని కాలువ గడ్డ దగ్గర ఉన్న రామాలయ పునర్నిర్మాణం కోసం బుక్కపట్నం గ్రామానికి చెందిన క్రీస్తు శేషులు చైతన్య కుమార్ జ్ఞాపకార్థం గొర్ల రవికుమార్ తన వంతు సహాయంగా గుడి నిర్మాణానికి 10116 రూపాయలు విరాళంగా చెల్లించారు రామాలయం ఆలయ నిర్మాణ సభ్యులు అభినందన తెలియజేశారు ఇలాగే మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ధన రూపేనా సహాయాలు చేయాలని తెలియజేశారు.

## ఆధార్ కేంద్రంలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



తనకల్లు ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ కేంద్రం నందు విద్యార్థులు ఆధార్ కార్డులు చేర్పులు, మార్పుల కోసం రోజుల తరబడి వేచి ఉన్నా కూడా తిప్పలు తప్పడం లేదని విద్యార్థులు వాపో యారు. ముఖ్యంగా విద్యార్థులకు అపార ఐడి క్రియేట్ చేసుకోమని విద్యాసంస్థలు తెలపడంతో దూర ప్రాంతాల నుండి విచ్చేసిన విద్యార్థులు విద్యా సర్టిఫికెట్లతో ఉన్నటువంటి సమా చారానికి ఆధార్ కార్డుల వల్ల సమా చారానికి వ్యత్యాశాలు ఉండడంతో వాటిని సరి చేసుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని విద్యార్థులు వాపోయారు. అంతే కాకుండా ఒకపక్క ప్రజలు ఆధార్ అప్డేషన్, జిల్లా మార్పు తదితర వాటి కోసం ఎక్కువ మంది వస్తుండడంతో మండలంలో ఒకే ఆధార్ కేంద్రం ఉండడంతో చాలా కష్టంగా ఉందన్నారు. అధికారులు స్పందించి ఇంకో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.

## శ్రీ బాలాజీ కళాశాలలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో స్థానిక శ్రీ బాలాజీ కళాశాల యందు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఏ. వీరభద్రప్ప మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని భాషా ప్రతిపాదికన విభజించి తెలుగు భాషను మాట్లాడే వారందరినీ ప్రత్యేక రాష్ట్రంగా గుర్తించి విభజించడం జరిగిందని ఈ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గురించి వివరించడం జరిగింది. తెలుగు భాష ఔన్నత్యాన్ని, సాహిత్య విలువలను గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ గూర్చి విద్యార్థులకు వివరించారు. కళాశాల ఎన్.ఎస్.పి.ఓ ప్రియాంక మాట్లాడుతూ పరభాషలు ఎన్ని అభ్యసించిన మాతృభాష ఔన్నత్యం, మాతృభూమిపై మక్కువ ఎంతో ఆవశ్యకం అని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయుడు రాధాకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఒక పండుగలాగా జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి. ఓలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ఎర్రచందనం దుంగల అక్రమ రవాణా కేసులో వ్యక్తి అరెస్టు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని పెడ బల్లి గ్రామ సమీపంలో గత నెల 27వ తారీ ఖున రైతు విశ్వనాథ్ రెడ్డి లో ఎర్రచందనం దొంగలు పోలీసులు గుర్తించారు. ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా చేస్తున్న మహేశ్వర్ రెడ్డి అనే వ్యక్తిని శుక్రవారం పెడబల్లి లోని బస్టాండ్ వద్ద అరెస్టు చేసినట్లు ఎస్సై వలి భాష తెలిపారు. గత నెల 27వ తారీఖున అక్రమంగా తరలించుటకు దాచి ఉంచిన ఎర్రచందనం దుంగలు లభించాయని, ఎర్రచందనం దుంగలు తరలించి వ్యక్తులు పారిపో యినట్లు తెలిపారు. మొత్తం 21 దుంగలు వాటి బరువు 275 కేజీలు వాటి విలువ అక్షరాల ఐదు లక్షల 50 వేల రూపాయలు వీటిని పెద్ద మనుషుల సమక్షంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది. పై అధికారుల ఆదేశాల మేరకు దర్యాప్తు చేసి పోలీసులకు రాబడిన సమాచారం మేరకు వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కేసులో త్వరితగతిన ముద్దా యిని అరెస్టు చేయడంపై జిల్లా ఎస్పీ వి. రత్న ఎస్ఐ తో పాటుపోలీస్ సిబ్బం దిని అభినందించారు.

## ఘనంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



మడకశిర,మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నియోజక వర్గ వ్యాప్తంగా అధికారులు, నాయకులు ఘనంగా చేపట్టారు.స్థానిక మండల పరిధిలోని మరువపల్లి గ్రామం లో అధికారులతో కలసి స్థానిక తెదేపా నాయకులు ఫించన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమం లో భాగంగా నాయకులు వెంకటాద్రి,రామకృష్ణ ప్పా మాట్లాడుతూ,సీఎం చంద్ర బాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛందారులకు పింఛన్లను పెంచడమే కాకుండా ప్రతి నెల ఒకటవ తేదీన ఉదయాన్నే పింఛన్లను అవ్వతాతలకు అందించే వారి జీవితాలలో వెలుగు నింపిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వారు తెలిపారు.దీపావళి పండుగ పురస్కరించుకుని శుక్రవారమే పింఛన్లను అందిన కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పెంచన్‌దారులు తెలిపారు.ఈ కార్యక్రమ ంలో అధికారి జయరాం,తెదేపా నాయకులు వెంకటాద్రి, రామా కిస్తప్ప, శివప్పా, నాగరాజప్పా, ఫించన్ దారులు, వృద్ధులు,ప్రజలు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యులు ఎమ్మేస్ రాజుకు ఘన సన్మానం.



మడకశిర,మేజర్ న్యూస్: స్థానిక శాసనసభ్యులు ఎమ్మేస్ రాజు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడం చూసి సీఎం చంద్రబాబు నాయుడు ఆయనకు టీటీడీ బోర్డు పాలక మండలి సభ్యులుగా అవకాశం కల్పించడం నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమని కాంట్రాక్టర్ గుండుమల జయప్ప తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో టిటిడి బోర్డు పాలకమండలి సభ్యులుగా ఎన్నికై, నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు కాంట్రాక్టర్ జయప్ప శాలువా కప్పి, గజ పూలమాలతో నియోజకవర్గ ప్రజల తరఫున ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జయప్ప ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత హత్య

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని కొండకమర్ల గ్రామానికి చెందిన బాబ్ జాన్ భార్య మెహతాజ్ (32) గురువారం రాత్రి హత్యకు గురైంది. విషయం తెలుసు కున్న ఎస్ఐ మల్లికా ర్జున రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలి తండ్రి గొర్ల అల్లా ప్రకాష్ మేరకు.. 14 సంవత్సరాల క్రితం కొండకు చెందిన బాబ్జాన్ కి ఇచ్చి మెహతాజ్ ను వివాహం చేసినట్లు తెలిపారు. వీరికి కొడుకు కూతురు సంతానంగా ఉన్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం పెద్ద కుమార్తె పిల్లలతో పాటు తండ్రి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో ఇంటి బయట ఏదో శబ్దం రాగా అందరు లేచి వెళ్లి చూడగా మీ ఇంటికి భాగం లో షేక్ ఇర్ఫాన్ భాష మెట్ల పైన నుండి ఎత్తుకొని కిందికి వస్తూ పడవేసి వెనుక వైపు నుండి పారిపోయిన ట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఆమెను పరిశీలించగా మురికి చెందినట్లు పేర్కొన్నారు. మెహతాజును ఇర్ఫాన్ భాష హత్య చేసి పడేసి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు మెరుగైన పింఛన్ సాధనకై విశేష కృషి



కదిరి, మేజర్ న్యూస్: ఏపీఎస్ ఆర్టీసీ ప్రజా రవాణాలో విశేష కృషి చేసిన డ్రైవర్లు, కండ క్టర్లు, ఇతర సిబ్బందికి మెరుగైన పెన్షన్ సాధ నకై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియే షన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విశేష కృషి చేస్తున్నారని, రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిమోహన్ తెలి పారు. శుక్రవారం సర్వీస్ లో ఉండి పింఛన్ అర్హత వయ సు కలిగిన డ్రైవర్ నారపరెడ్డికి కదిరి డిపోలో మొదటి వ్యక్తిగా అత్యధిక పెన్షన్ రూ. 16506 పెన్షన్ ఆర్డర్ ఉత్త ర్వులు హరిమోహన్ అందజేశారు. కదిరి డిపో నందు ఇప్పటివరకు దాదాపు పదిమందికి పైగా పెన్షన్ మంజూరైనట్లు తెలిపారు. తనకు అత్యధిక పెన్షన్కు మంజూరుకు కృషి చేసిన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులకు నారపరెడ్డి కృతజ్ఞతలు తెలియజే శారు. ఇప్పటివరకు పదవీ విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు ఈపీఎస్ 1995 ద్వారా కేవల ము రూ.2000, 3000 మాత్రమే మంజూరు కాపాడుతు న్నవని, ఇలా పెద్ద మొత్తంలో మంజూరు కావడం శుభసూచక మని హరిమోహన్ పేర్కొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన సాదత్ అలీఖాన్



కదిరి, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటించారు. అందులో భాగంగా కదిరి పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు సాదత్ ఆలీఖాన్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సందర్భంగా మాజీ సీఎం జగన్ కు నియోజక వర్గంలోని పార్టీ పరిస్థితి సాదత్ తెలిపారు.

## విద్యార్థులచే చెత్త డబ్బాలను మోయించిన హెచ్ఎం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చీకటి మానిపల్లి ఎంపీపీ స్కూల్లో విద్యార్థులు పెద్ద పెద్ద పెద్ద చెత్తను మోసుకెళ్తున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పేద విద్యార్థులు చదువు కునేందుకు పాఠశాలకు వస్తే ఆ పిల్లలతో వారికి మించిన బరువును మోపిస్తూ పనులు చేయించడం ఏంటని కాంగ్రెస్ మండల కన్వీనర్ తోపు పారేస్ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాఠశాలలో చెత్త శుభ్రం చేయడానికి నియమించిన వారు ఏమయ్యారు? కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అందరికీ అవగాహన కలిగేలా చేస్తున్నది. మండల విద్యాశాఖ అధికారు లు కానీ, ఉపాధ్యాయులకు తెలియదా విద్యార్థులతో ఇలాంటి పనులు చేయించడం వల్ల విద్యార్థులు ఎలాంటి భావనలకు లోనవుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా పేద విద్యార్థుల పై అభద్రతాభావాన్ని ప్రదర్శించకుండా ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు పాటు తోపు పారేస్ కోరారు.

## పాండురంగస్వామి, ప్రజల ఆశీస్సులతోనే పదవి దక్కింది!

-ఆలయ పునః నిర్మాణానికి ప్రముఖుల సహకారం అందించాలి
-భూమి పూజ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణ నడిబొడ్డున వెలసిన అతి పురాతన ఆలయం పాండురంగ స్వామి ఆశీస్సులతో పాటు ప్రజల ఆశీర్వచనాల వల్ల తాను ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పదవి కూడా దక్కిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్తి కుమార్ యాదవ్ పేర్కొన్నారు. పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ మంజూరు చేసిన కోటి రూపాయలతో పాటు ఆలయానికి సంబంధించిన రూ.25 లక్షలతో కలిపి పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంత్రి సత్తి కుమార్ యాదవ్ శుక్రవారం దేవాలయంలో భూమి పూజ నిర్వహించారు. ముందు దేవదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ తనకు ఎన్డీఏ కూటమి నుంచి ధర్మవరం ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన తర్వాత మొట్టమొదట పాండురంగ స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు . ఆ స్వామి ఆశీస్సులతోపాటు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తనకు ఎమ్మెల్యే పదవి తోపాటు మంత్రి పదవి కూడా దక్కిందన్నారు. ఆలయ పునః నిర్మాణానికి మంజూరైన 1.25 కోట్ల రూపాయల తో పాటు పట్టణ ప్రముఖులు సహకారం అందిస్తే వందేళ్ల చరిత్ర గల పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేయడం ద్వారా ఆలయాన్ని బవ్యమైన దివ్యమైన అతి సుందరంగా మీరు నిర్మించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రేగాటిపల్లి మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు కమతం కాటమయ్య, మాజీ ఎంపీపీ, మాజీ కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## విస్తృతంగా మొక్కలు నాటాలి.. పచ్చదనం వెల్లివిరియాలి

- జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో విస్తృతంగా మొక్కలు నాటాలని, పచ్చదనం వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్వామా ఆధ్వర్యంలో ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లా అంతా పచ్చదనం తీసుకురావాలని, నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. జిల్లాలో మొక్కల పెంపకంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లు క్షేత్రస్థాయిలో ఎవరు బాగా పనిచేశారో వారిని కలెక్టరేట్ కు రప్పించి ఘనంగా సన్మానించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో గత జూలై నెలలో వేసిన ప్లాంటేషన్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారా, ఎంతమందికి ఉద్యోగాలు ఇస్తున్నారు, కళాశాలలో ఏఏ సబ్జెక్టులు బోధిస్తున్నారు, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎక్కడి నుంచి విద్యార్థులు కళాశాలకు వస్తారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి సలీమ్ భాష, గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, డ్వామా ఎపిడి శైలజ, తహసీల్దార్ మహబూబ్ బాషా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ మస్తానప్ప, ఎంపిడిఓ రవి, లెక్చరర్లు, విద్యార్థినీవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

## ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయం

-దీపం పథకం ప్రారంభోత్సవంలో ఎంపీ పార్థ సారథి





**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని ఎంపీ పార్థసారథి అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో దీపం.02 పథకాన్ని తహశీల్దార్ వేంకటేశులు, డిప్యూటి తహశీల్దార్ సివిల్ ఆరతితో కలసి ప్రారంభించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన మహిళలకు దీపం పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గతంలో మహిళల కళ్ళల్లో ఆనందం చూడడం కోసం దీపం పథకాన్ని తీసుకొచ్చారని ఉమ్మడి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ ఆమలలో భాగంగా దీపం - 2 పథకాన్ని ప్రారంభించిన ఘనత చంద్రబాబు నాయుడు అని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుగా లేనప్పటికీ నిలబెట్టుకోవడం కోసం మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో దీపం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారని ఈ పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక గ్యాస్ సిలిండర్ ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. ఆనంతరం అబాధ్ పేటలో అర్హులైన గ్యాస్ లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట వడ్డే అంజనప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, రాష్ట్ర నాయకులు బేవినహల్లి ఆనంద్, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, యన్టిఆర్ అభిమానులు, తెలుగు మహిళలు, అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయములలో 9, 11వ తరగతులకు దరఖాస్తు గడువు పొడిగింపు




లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రంలోని స్థానిక జవహర్ నవోదయ విద్యాలయములలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 9, 11వ తరగతిలో ప్రవేశం పొందుటకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు తుది గడువు అక్టోబర్ 31వ తేదీ నుంచి నవంబర్ 9వ తేదీ వరకు పొడిగించడమైనదని నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎం నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సదా అవకాశాన్ని ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో ప్రస్తుతం 8వ తరగతి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవోదయ వెబ్సైట్ మెయింటెనెన్స్ లో ఉన్నందున వెబ్సైట్ నందు అప్లై చేయడం కుదరదు కనుక, ఈ క్రింది లింక్ ద్వారా మాత్రమే అప్లై చేయాలని తెలియజేశారు. తొమ్మిదవ తరగతి అప్లై చేసుకొనుటకు హెచ్టిటిపిఎస్:// సిబిఎస్ ఇఐటిఎంఎస్.ఎన్ఐసి/2024/ఎన్విఎస్ఐఎక్స్, 11 వ తరగతి దరఖాస్తు చేసు కొనుటకు కింద కనపరిచిన లింక్ హెచ్టిటిపిఎస్:// సిబిఎస్ఇఐటిఎంఎస్.ఎన్ఐసి.ఐఎన్/2024/ఎన్విఎస్ఎక్స్.

## గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపిస్తాం

-సిసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమంలో సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి పదం వైపు నడిపించడానికి ప్రత్యేక కార్యాచరణ పథకంతో ముందుకు వెళుతుందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని ముచ్చురామి గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు కృష్ణ ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణానికి శుక్రవారం మంత్రి కుమార్ యాదవ్, నాయకులు రేగాటిపల్లి మధుసూదన్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషి చేయడం అభినందనీయం అన్నారు. గుంతలు లేని రహదారులను ఏర్పాటు చేయడానికి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం రూ.845 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, టిడిపి మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, చిగిచెర్ల రాఘవరెడ్డి , నాయకులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీ అభివృద్ధి కోసం పని చేద్దాం

-కేంద్ర, రాష్ట్ర నిదులతో ధర్మవరాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిద్దాం
-అవినీతిని అరికట్టి మున్సిపల్ ఆదాయానికి పనిచేద్దాం
-మంత్రి సత్యకుమార్ యాదవ్
-పలు సమస్యలను మంత్రి దృష్టికితీసుకెళ్లిన కౌన్సిలర్లు



**ధర్మవరం మేజర్ న్యూస్:** మనందరం కలిసికట్టుగా ఐక్యంగా పనిచేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పనిచేద్దామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మవరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మునిసిపల్ చైర్ పర్సన్ కాచెర్ల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ధర్మవరాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దడానికి తనవంతు కృషిచేస్తానని ఆయన ప్రకొన్నారు. పట్టణంలో పలు సమస్యలను పలువురు కౌన్సిలర్లు మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రదానంగా వీధిలైట్లు, పారశుద్యం, చిన్నూరుకు వెళ్లే బ్రిడ్జి సమస్య, స్మశానవాటిక సమస్య, చెత్తను తొలగించేందుకు వచ్చే ఆటోలు సరిగా రావడంలేదని తదితర సమస్యలను వివరించారు. అదేవిధంగా టౌన్లోనింగ్లో జరిగే అవినీతి గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలన్నిం టిని కౌన్సిలర్ల సలహాలతో పట్టణ అబివృద్ధికి కృషిచేస్తానని మంత్రి వివరించారు. అభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తానన్నారు. టౌన్లోనింగ్ విషయంలో అవినీతి విషయం జరుగుతుంది వాస్తవమేనని దీనిపై సంబంధిత అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుండడం వల్ల మున్సిపాలిటీ అభివృద్ధి కి ప్రతిబంధకంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సిస్టంను ప్రవేశ పెట్టబోతోందని తొలి విడత లోని సోలార్ సిస్టం పట్టణానికి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. స్మశాన వాటిక సమస్య తన ఇదివరకే తెలుసునని ఒకే గుంతలు ఇద్దరు ముగ్గురు శవాలను కూడా పరిస్థితి వస్తుందన్నారు. వీటికోసం పట్టణ పరిధిలో కానీ రూరల్ పరిధిలో కానీ స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవోను కోరడం జరుగుతుందన్నారు. చిన్నూరుకు వెళ్లే రహదారి మధ్యలో ఫ్లై ఓవర్ నిర్మించి ఇబ్బందులు కలగకుండా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మునిసిపల్ అధికారులు సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించి మున్సిపాలిటీ ఆదాయానికి పనిచేయాలని ఆయన హిత వు పలికారు. అవినీతికి దూరంగా ఉన్నప్పుడే మున్సిపాలిటీ అభివృద్ధి పథం వైపు నడుస్తుంది అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ తను విదులను బాధ్యతగా సేవాభావంతో చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ ఏ సమస్య పరిష్కరించకపోతే సంబందిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ ప్రమోద్ కుమార్ ఇతర అదికారులు పాల్గొన్నారు.

# శానిటేషన్, కంటెంజెంట్స్ వర్కర్స్, ఆయాల సమస్యలు పరిష్కరించండి

-మంత్రికి వినతి పత్రం సమర్పించిన సీఐటియు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ప్రభుత్వ పాఠశాలల అందు పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు, కంటెంజెంట్స్ ఆయాల సమస్యలను పరిష్కరించాలని వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సిఐటియు మండల కన్వీనర్ జేవి రమణ మాట్లాడుతూ..ధర్మవరం మున్సిపల్ పాఠశాలలందు దాదాపుగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు కేవలం 4000 రూపాయలు వేతనం ఇస్తున్నారని వారికిస్తున్న చాలీచాలని వేతనాలతో వారి కుటుంబాలు అనేక రకాలు ఇబ్బందులు గురి అవుతున్నారని వారికి కనీసం రూ. 10,000 వేతనం ఇవ్వాలని ఈ సందర్భంగా విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 2019 సంవత్సరం నుంచి స్వచ్ఛభారత్ కార్మికుల పేరుతో శానిటేషన్ వర్కర్స్ కేవలం 6000 వేతనముతో పనిచేస్తున్నారని వారికి కనీస వేతనం అమలు చేయాలని వారు ప్రభుత్వ పాఠశా లల్లో పరిశు భ్రత చేస్తూ విద్యార్థుల ఉపాధ్యాయుల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని ఇటువంటి కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని మంత్రి కి విన్నవించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 50 మంది విద్యార్థులకు ఒక ఆయాను కేటాయించాలని, ఈ సందర్భంగా విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఆదినారాయణ సిఐటి మండల కో కన్వీనర్, నాయకురాలు. చౌడమ్మ, జయమ్మ, ముంతాజ్ ,ఐ. లక్ష్మీదేవి, పర్వీనా, వెంకటలక్ష్మి, మరియు కార్మికులు పాల్గొన్నారు.

## ఉషశ్రీచరణ్

# నాయకత్వంలో పని చేయలేం..

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ నాయకత్వంలో పనిచేయలేమని గోరంట్ల మండల వైకాపా నాయకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైకాపా పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి విన్నవించారు. బుధవారం పులివెందుల పర్యటనకు ఆయన విచ్చేయగా ఆయన నివాసంలో గోరంట్ల వైకాపా నాయకులు కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడం జరిగింది. గతంలో ఉషశ్రీచరణ్ మంత్రిగా పనిచేయునప్పుడు సొంత పార్టీ ఎమ్మెల్యేలపైన కార్యకర్తలపైన సామాజిక మాద్యమాలలో దుష్ప్రాచారం చేసి పార్టీ అపజయానికి కారణమైన ఆమె నాయకత్వంలో తాము పనిచేయలేమని ఆయన దృష్టికి తేవడం జరిగిందని వారన్నారు. ఆమెకు మినహా ఎవరికైనా నాయకత్వం అప్పగిస్తే తాము పార్టీ విజయానికి ఆహర్నిషలు కృషి చేస్తామని ఆయన విన్నవించారు. పాత పద్దతిని మార్చుకోకుండా మండలంలోని వైకాపా నాయకులను, కార్యకర్తలను తమ అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతావుందని వారు పేర్కొన్నారు. అధిష్టానం తమ వినతులను పరిశీలించి ఆమె నియామకంపై పున: ఆలోచించాలని వారు తెలియజేశారు. దీనిపై అధినేత జగన్మోహణ్ రెడ్డి స్పందిస్తు ఎన్నికల సమయం ఇంకా చాలా దూరం ఉందని, తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని మీకు న్యాయం చేస్తామని మామీ ఇచ్చినట్లుగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేనాయక్, పాటూరి శంకర్‌రెడ్డి, సర్పంచులు వెంకటరమణ, గంగప్ప, నర్సిరెడ్డి, ఎంపిటిసి ఓబులరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి, దివాకర్‌లతో పాటు ఇతరులు సమావేశంలో పాల్గొన్నారు.





## అమరజీవి పొట్టి శ్రీరాములు

# అడుగుజాడల్లో నడుద్దాం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎందరో మహనీయుల త్యాగాలు... అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మబలిదానంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిందని, అతని అడుగు జాడల్లో నడవాలని ఆర్యవైశ్యసంఘం నాయ కులు పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కాలేజ్ సర్కిల్లో ఉన్న పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలువేసి ఘననివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలుగువారికి ప్రత్యేకంగారాష్ట్రం ఉండాలనేత పనతో పొట్టిశ్రీరా ములు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి చివరికి ప్రాణత్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించి తెలుగువారి గుండెల్లో అమరజీవిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం నాయకులుసుదర్శన గుప్తా శ్రీనివాసులు, అశోక్ కుమార్, ప్రసాద్, అంబటి బద్రీనాథ్, గ్రంధే శ్రీనివాసులు, రాజాగోవిందు, గర్రెరమేశ్బాబు తదితరులుపాల్గొన్నారు.

## రాష్టస్థాయి హాకీ పోటీలకు

# జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థిఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థి శబరీష్ గౌడ్ ఎంపికైనట్టు పాఠశాల హెడ్మిస్టర్ సుజాత పేర్కొన్నారు.అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో గత నెల 23న నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థి శబరీష్ గౌడ్ ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి స్కూల్స్ ఫెడరేషన్ అండర్-17హాకీ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థి ఈనెల 3వతేదీ నుంచి 5వ తేదీ వరకు నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీఅలో ఉమ్మడి జిల్లా జట్టు తరపున పాల్గొం టారన్నారు. ఎంపికైన విద్యార్థిశబరీస్ గౌడ్ ను హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

## రాష్టస్థాయి బాస్కెట్బాల్

# పోటీలకు ధర్మవరం బాలబాలికల ఎంపిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** అనంతపురంలో గత 21న ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూలేమ్స్ ఫెడరేషన్ అండర్-14 విభాగంలో జిల్లాస్థాయిబాస్కెట్బాల్ పోటీలలో ధర్మవరం బాలబాలికలు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడిఅనంతజట్టుకు ఎంపికయ్యారని ధర్మాంబ బాస్కెట్బాల్ అసోషియేషన్ అర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఎంపికైన దర్మవరంకు చెం దిన బాస్కెట్బాల్ క్రీడా కారులు బాలికల విభాగంలో యశిస్విత, బాలుర విభాగం లో శశిధర్కుమార్లు ఈనెల 2వతేదీనుంచి 4వతేదీ వరకు పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగే 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో పాల్గొం టార న్నారు. వీరిని అసోషియేషన్ సెక్రటరీతోపాటు అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి,కార్యదర్శి వాయల్పాడు హిదయుల్లా, కోచర్ సంజయ్ లు శుక్రవారం హర్షంఅభినందిం చారు.

## పింఛను దారుల ఇంటికి వెళ్ళి

# పింఛన్లు పంపిణీ చేసిన సిసి హరి



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శుక్రవారం పింఛన్లు పంపిణి జరిగాయి. ఇందులో భాగంగా మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షుడు సిసి హరి ఫించన్ల పంపిణీలో పాల్గోన్నారు. గీతానగర్‌లో పింఛన్ల పంపిణీ చేసి, పింఛన్ దారులతో సిసి హరి మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రావడంతోనే శ్రీకారం చుట్టింది. పింఛన్ల పంపిణి అని ఐదవ నెల పింఛన్ల పంపిణీ జరుగుతోందనీ, మీకు పింఛన్లు ఇంటికే వచ్చి సచివాలయ ఉద్యోగులు, తేదేపా, జనసేన, బీజేపి నాయకులు, యువత పింఛన్లు అందిస్తున్నారని, ఇంక రాబోయే రోజులు ప్రభుత్వ పాలన రెట్టింపు కొనసాగుతుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అధికంగా రావడానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని సిసి హరి తెలిపారు.

### పేద ప్రజలకు

# కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం

**-అధ్యక్షులు జయసింహా, కార్యదర్శి నాగభూషణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ కార్యదర్శి నాగభూషణ కోశాధికారి సుదర్శన్ గుప్తా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలిలో ఈ నెల 10వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లమ్మ ,కీర్తిశేషులు గోరకాటి పెద్దారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కోడళ్ళు గోరకాటి ప్రమీదమ్మ గోరకాటి రఘునాథరెడ్డి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈనెల 10వ తేదీన ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత అద్దాల పంపిణీ ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ ,గ్రామీణ, ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తదుపరి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్దగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సుదర్శన్ గుప్తా, సత్రశాల ప్రసన్న కుమార్, శివయ్య, పెరుమాళ్ళ దాస్, బివి చలం, గట్టు హరినాథ్, రిటైర్డ్ టీచర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 7నెలల చిన్నారికి నోబుల్ వరల్డ్ రికార్డ్...



**-3వందల ఫ్లాష్ కార్డ్స్ (ఫోటోలను) అలవోకగా గుర్తించిన చిన్నారి హాన్వికా...**
**-చిన్నారి హాన్వికాను అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత...**

**రామగిరి మేజర్ న్యూస్:** ఏడు నెలల వయసులోనే అద్భుత ప్రతిభ కనబరిచి నోబుల్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారి హాన్వికాను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు. రామగిరి మండలం, కలికివాండ్లపల్లి గ్రామానికి చెందిన 7నెలల చిన్నారి హాన్విక మూడు వందల రకాల ఫోటోలను అలవోకగా గుర్తిస్తోంది. ఏదైనా పేరు చెబితే.. వెంటనే దాని ఆకారంలో ఉన్న కార్డును చిన్నారి గుర్తిస్తుంది. దీనిని హన్విక కుటుంబ సభ్యులు వీడియో చిత్రీకరించి తమిళనాడు రాష్ట్రంలోని కొయంబత్తూరుకు చెందిన నోబుల్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపారు. వారు సైతం చిన్నారి ప్రతిభను చూసి ఆశ్చర్యపోయి నోబుల్ వరల్డ్ రికార్డ్ జాబితాలో చేర్చారు.
చిన్నారికి మెడల్ తోపాటు సర్టిఫికెట్ పంపారు. దీంతో హాన్వికా తల్లిదండ్రులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. రామగిరి మండల కేంద్రంలో జరుగుతున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో హాన్వికా తల్లిదండ్రులు కలవగా.. చిన్నారి ప్రతిభను తెలుసుకుని ఎమ్మెల్యే సునీత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత చిన్న వయసులోనే ఇంత మేధస్సు కనబరుస్తున్న ఆ చిన్నారిని, అలాగే తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్ లో ఈ చిన్నారి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు..

# రెండు రోజులు దీపావళి సంబరాలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల వ్యాప్తంగా దీపావళి సంబరాలు గురువారం శుక్రవారం రెండు రోజులు అమావాస్య రావడంతో కొంతమంది గురువారం మరికొంత మంది శుక్రవారం దీపావళి అమావాస్య పూజలు నిర్వహించుకున్నారు. ఇంటిలోనూ వ్యాపారాల దుకాణాల్లోనూ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించుకొని పుష్పాలతో విద్యుత్ దీపాలతో అలంకరించి లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు దుఖానాలు కళకళలాడాయి. కానీ గురువారం సాయంత్రం 6గంటల సమయంలో గంటసేపక కురిసిన భారీ వర్షాలకు ప్రజల రోడ్డుపైకి రాకుండా వ్యాపారాలు ఎక్కడ అక్కడే స్తంభించిపోయాయి. గత ఐదు సంవత్సరాలు క్రితం ఇప్పుడు పోల్చుకుంటే దాదాపు దీపావళి పండుగ సంబరాలు తగ్గుముఖం పట్టాయి ప్రజల బాణాసంచాల కూడా కాల్చడం తక్కువయింది ప్రజలకు ఆదాయం తక్కువ ఖర్చులో ఎక్కువ కావడంతో ఉన్నదాంట్లోనే చేసుకోవడం మొదలుపెట్టడంతో మండల వ్యాప్తంగా వ్యాపారాలు సన్నగిల్లాయి. ఏది ఏమైనా లక్ష్మీ పూజ అంటానే ఉన్నదాంట్లోనే ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ఈ లక్ష్మీ పూజలు నిర్వహించుకున్నారు.

# వికసించిన బ్రహ్మ కమలాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెలుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఇంట్లో శుక్రవారం నాలుగు బ్రహ్మ కమలాలు వికసించాయి. గత మూడు సంవత్సరాల క్రితం నాటిన మొక్క పెద్దదై రెండు సంవత్సరాలుగా బ్రహ్మ కమలాలను పూస్తుంది. మూడు నెలల క్రితం కూడా 12 బ్రహ్మ కమలాలు పూశాయి. కార్తీక అమావాస్య, దీపావళి పర్వదినం సందర్భంగా నాలుగు బ్రహ్మ కమలాల వికసించడంతో మారెన్న, నాగమణి దంపతులు బ్రహ్మ కమలం మొక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించామని వారు పేర్కొన్నారు.

# మంత్రిని కలిసిన జిల్లా విద్యాశాఖాధికారి



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ను సత్యసాయిజిల్లా డీఈఓ కిష్టప్ప శుక్రవారం ధర్మవరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు డీఈఓ మంత్రిసత్యకుమార్ కు పుష్పగుచ్ఛాన్ని అందించారు. మండల పరిధిలోని ముచ్చురామి గ్రామంలో పాఠశాలలో పెచ్చులూడి శిథిలావస్థలో ఉందని, వాటికి ప్రతిపాదనలను సిద్ధం చేసి సర్వశిక్ష అభియాన్ డీఈ చిదంబరం కు పంపాలని ఎంఈఓగోపాల్నాయక్ కు మంత్రి ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో ఎంఈఓతోపాటు డీవైఓ క్లర్క్ సాయి నాథ్ ఉన్నారు.

# ఘనంగా జరిగిన జాతీయ ఐక్యత దినోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక కె హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎన్ ఎన్, ఎన్సీసీ, యూనిట్లు, అధికారి ఎస్ పావని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా.బి. గోపాల్ నాయక్ల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, స్వతంత్ర్య భారతదేశం తొలి ఉప ప్రధానిగా, ఉక్కు మనిషిగా, ధృడమైన సంకల్పంతో స్వతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించి సామాజిక, రాజకీయ నాయకుడిగా దేశ సమగ్రత, సమైక్యతకు మార్గ నిర్దేకులుగా నిలిచి దాదాపు 565 సంస్థానాలను విలీనం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. మహనీయుని జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం 2014 నుండి జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకొంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విద్యార్థులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా ఎస్ షమీవుల్లా, డా ఎస్ చిట్టెమ్మ, ఎం భువనేశ్వరి, ఎ కిరణ్ కుమార్, పుష్పవతి, సరస్వతి, మీనా, బి ఆనంద్, హైమావతి తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. బెలుగుప్ప తాండ గ్రామంలో శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో లక్ష్మీదేవికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవి విగ్రహానికి పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగం కలిగించారు అలాగే గ్రామాల్లోని దేవాలయాల్లో దీపావళి పండుగ పురస్కరించుకొని దేవత మూర్తులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దేవాలయ ఆవరణంలో దీపాలు వెలిగించి దీప కాంతులతో దేవత మూర్తులు దర్శించుకున్నారు వాహన యజమానులు వాహనాలను పూలతో అలంకరించి పూజలు నిర్వహించి టపాసులు కాల్చి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

**-10మంది అరెస్ట్... రూ.1,50,600లు నగదు స్వాధీనం**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామ సాగరం గ్రామ శివారులలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ శివ సిబ్బందితో కలిసి శుక్రవారం పేకాట శిబిరంపై దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న పదిమందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఎనిమిది ద్విచక్ర వాహనాలను మరియు లక్ష యాభై వేల 600 రూపాయల నగదును సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడమైనదని ఎస్ఐ శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు నాగభూషణం, రవి, ముక్కన్న తదితరులు పాల్గొన్నారు

## యుటిఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నిక




**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎం ఆర్ సి కార్యాలయం నందు శుక్రవారం యుటిఎఫ్ తనకల్లు మండల నూతన కమిటీని ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, ఎన్నికల పరిశీలకులు గా జిల్లా కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి, ఆడిట్ ఆఫీసర్ గా ఎం ఆజం భాష ఆధ్వ ర్యంలో ఎన్నుకోవడం జరిగింది. తనకల్లు మండల యుటిఎఫ్ అధ్యక్షులుగా ఖాజా మొహిద్దీన్,ప్రధాన కార్యదర్శిగా ఎస్ గణేష్, గౌరవాధ్యక్షులుగా కే.రాజారెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకట శివరామకృష్ణ,కే గౌసియా, కోశాధి కారిగా మహమ్మద్ షరీఫ్, జిల్లా కౌన్సిలర్లుగావి. సంతోష్ కుమార్,బాబ్జాన్ , శివశంకర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి డి. శ్రీనివాసులు మాట్లాడు తూ యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవం చేసుకుంటున్నామని, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం యూటీఎఫ్ ఎంతో పోరాటం చేసిందని, ప్రభుత్వ బడులను కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. పని సర్దుబాటు సక్రమము గా లేదని, ప్రభుత్వం ఉపాధ్యాయులకు 20వేల కోట్ల బకా యిలు చెల్లించాల్సింది ఉందని, కేవలం 350 కోట్లు మాత్రమే చెల్లించారని తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యలను సత్వరమే పరిష్క రించాలని, పిఆర్సి కమిషన్ వేయాలని, ఐఆర్ వెంటనే ప్రకటిం చాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, బకాయిలు ఉన్న పీఎఫ్, ఏపీజేఎల్ఐసి చెల్లించాలని. ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఎన్నికైన నూతన సభ్యులు ఉపాధ్యాయ సమస్యల పట్ల విద్యారంగ పరిరక్షణకై తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సరికొత్త సీరియల్స్ మిస్ కాకండి

### ప్రసార సమయాల మార్పులపై జీ తెలుగు ప్రతినిధులు




**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆసక్తికర మలుపులు, ఆకట్టు కునే కథనాల తో యావత్ ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు సరికొత్త సీరియల్స్ ను మిస్ కాకుండా చూడాలని జీ తెలుగు ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆకట్టుకునే సీరియల్స్ లో భాగంగానే నవంబర్ 4న ఉమ్మడి కుటుంబం సరికొత్త సీరియల్ ప్రారంభమవుతుందని, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారమవు తుందని తెలిపారు. రూప( ఆనంద), యశ్వంత్ (దర్శన్ ), సాక్షి( శరణ్య) ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సీరియల్స్ లో కరమ్ ( రోహిత్), సుస్మిత ( అనన్య) కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. అన్నదమ్ములు, తోడికోడళ్లు, అనుబంధం, అసూయ, ప్రతీకారం ముఖ్యాంశాలుగా ఉమ్మడి కుటుంబం తెరకెక్కిందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారమయ్యే సీతారామ ఇకనుంచి మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రసారమవుతుందని ఈ విషయాన్ని ప్రేక్షకులు గుర్తించాలని అన్నారు.




## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ స్వామి పరిపూర్ణానంద జన్మదినం సందర్భంగా సేవ కార్యక్రమాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కాకినాడ శ్రీ పీటం పిటాధిపతి మరియు అభినవ వివేకానందుడు పూజ్య శ్రీ స్వామి పరిపూర్ణానంద స్వామిజి గజన్మదిన సందర్భంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ దినం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దాదాపు 300 మందికి వివిధ రకాల పిండివంటలతో కూడిన అన్నప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈ సందర్భంగా విజయసాయి కుమార్ మాట్లాడుతూ స్వామి వారి భోదనలతో దేశ విదేశాలలో కోట్లాదిమంది భక్తులను సంపాదించుకొని హరిజనగిరిజనుల కొరకు ట్రైబల్ ప్రాంతాలలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి కొరకు ఆసుపత్రిలు, కళాశాలలు నిర్మించారని ప్రపంచం లో ఎన్నడు జరగని విధంగా రెండు సార్లు మహాశక్తి యాగాన్ని చేసి దాదాపు 200 కోట్ల కుంకుమార్చన పూర్తి చేసి ప్రజలలో ఆద్యాత్మిక భావాలను పెంచుతూ సనాతన ధర్మం కోసం తనదైన శైలిలో సేవలందిస్తున్న స్వామి పరిపూర్ణానంద జన్మదినం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ రాయలసీమ చైర్మన్ చంద్ర మహేష్, సత్య సాయి కో కన్వినేర్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 28 వ వార్డు మాజీ కౌన్సిలర్ మురళి ఆధ్వర్యంలో వార్డు నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప ,హిందూపురం పట్టణ అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ , 25వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర పాల్గొని పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 28వ వార్డులోని వాల్మీకి వీధి నందు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తల్లిలా అండగా ఉండాలని ముఖ్య ఉద్దేశంతో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ప్రమాద బీమా పిచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్య ఉద్దేశంతో మన అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కార్యకర్త సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మనమంతా మన కుటుంబ సభ్యులకు సభ్యత్వ నమోదు చేసి అందరి జీవితాల్లో వెలుగు నింపాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నట్టప్ప, వెంకటేష్ ప్రసాద్ , ఐ టి డి పి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదును స్వీకరించడం జరిగింది.





## క్రైస్తవుల సమాధుల తోట ఆహ్లాదంగా తీర్చిదిద్దండి

### అనంతపురం మేయర్ వసీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** క్రైస్తవులు ఎంతో భక్తితో జరుపుకునే మృతుల స్మరణ దినోత్సవానికి క్రైస్తవుల సమాధుల తోటను ఆహ్లాదంగా తీర్చిదిద్దుతాం అనిఅనంతపురం నగర మేయర్‌మహమ్మద్ వసీం పేర్కొన్నారు శుక్రవారం అనంతపురంలోని జెఎన్టియు రోడ్డులో ఉన్నటువంటి అనంతపు రం నగర క్రైస్తవుల సమాధుల తోటను మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సమాధుల తోటలో కొత్తగా నిర్మించినటు వంటి చాపెల్ ను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నవంబర్ రెండవ తేదీన పెద్దలకు సంబంధించిన స్మరణ దినోత్సవం జరుపుకుంటారన్నారు. క్రైస్తవులు ఎంతో భక్తితో జరుపుకొనే మృతుల స్మరణ దినోత్సవానికి క్రైస్తవుల సమాధుల తోటను అంతా శుభ్రం చేయాలని, తాగునీరు, లైటింగ్ ఇంకా సౌకర్యాలు కల్పించాలని నగర పాలక అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ విష్ణు మూర్తి, కార్పొరేటర్లు సైపుల్ల బేగ్, సంపంగి రామాంజనేయులు, కమల్భూ షణ్, వైయస్సార్సీపి నాయకులు శీనా, క్రైస్తవుల సమాధుల తోట అధ్యక్షుడు సుంద ్రరావు, కార్యదర్శి జయరాజు, ఫాదర్ జోసెఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏఐటియుసి జెండా ఆవిష్కరణ




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అనంతపురం నగరంలో ఏర్పాటుచేసిన అనంతపురం లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటేష్ రాయల్ ఆధ్వర్యంలో ఏ ఐ టి యు సి జెండా ఆవిష్కరణ జరిగినది. వెంకటేష్ రాయల్ మాట్లాడుతూ యూనియన్ లో సభ్యులకు కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు ఉచితంగా ఇస్తామని అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఎఐటియుసి నగర అధ్యక్షుడు చిరంజీవి ఏఐటీయూసీ టౌన్ ప్రధాన కార్యదర్శి వికే కృష్ణుడు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై మురళి యాదవ్ జాయింట్ సెక్రెటరీ మేకల లక్ష్మీపతి రాయల్ కమిటీ సభ్యులు ఎర్రి స్వామి ట్రెజరర్ సైఫలాన్ సీనియర్ సభ్యుడు కాజా మొదలగువారు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన నియోజక వర్గ ఇంచార్జ్ ఈర లక్కప్ప.



**మడకశిర మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని గురువారం పులివెందులలో మడకశిర నియోజక వర్గం ఇంచార్జి ఈర లక్కప్ప ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుతగా జగన్ మోహన్ రెడ్డికి ఆయన పుష్ప గుచ్చం అందచేశారు.. అనంతరం ఈరలక్కప్పను జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరిస్తూ, నియోజకవర్గం తాజా రాజకీయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేస్తూ, కార్యకర్తలకు అండగా నిలబ డాలని లక్కప్ప కు ఆయన సూచించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నుండి కార్యకర్తలకు వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, కార్యకర్తలకు అండగా నిలబడుతూ, వారికి ధైర్యం చెప్పాలన్నారు.

## తనకల్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాలలో తనకల్లు మండలం కూడా కరువు మండలం గా ప్రకటించాలని శుక్రవారం మండల కేంద్రం లోని స్థానిక తహసిల్దార్ కార్యా లయం ముందు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అన్ని విధాల వెనకబడ్డ తనకల్లు మండలం ను కరువ మండలం గా ప్రకటించకపోవడం చాలా దురదృష్టక రమని సిపిఎం నాయ కులు అన్నారు. అనం తరం తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పారేసు, సిపిఎం నాయకులు వెంకట రమణ, శివన్న, సిఐటియు నాయకులు వేమన్న, వెంకటరమణ తదిత రులు పాల్గొన్నారు.

**శ్రీ సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న ఆర్ల శ్రీనివాసులు ని ఎన్ఆర్ఐ విద్యాసంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి, ఎండి వెన్నపూస చంటి రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.**

అనంతపురం
విద్య మేజర్ న్యూస్





## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంపై వ్యాసరచన పోటీలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బెలుగుప్ప పోలీస్ శాఖ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మండల స్థాయిలో శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి హర్షవర్ధన్ కు, రెండవ బహుమతి వర్ధన్‌కు, మూడవ బహుమతి లావణ్య కు మూడు బహుమతులు శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకే రావడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్ఐ శివ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. బహుమతులు గెలుపొందిన విద్యార్థులను పాఠశాల కరేస్పాండెంట్ వి శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మండల నూతన కమిటీ ఎంపిక




**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల సీపీఐ మండల నూతన కమిటిని ఎంపిక చేసినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ తెలియజేశారు.సీపీఐ మండల కార్యదర్శిగా చిన్నప్పయాదవ్,సీపీఐ మండల సహాయ కార్యదర్శిగా తరిమెల రామాంజనేయిలును ఎకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలియజేశారు.సీపీఐ మండల కౌన్సిల్ మెంబర్లుగా 49మందితో పాటు మరో 15మందిని మండల కార్యవర్గ సభ్యులుగా ఎంపికచేశామని ఆయన తెలియజేశారు.

## దీపం -2 పథకాన్ని ప్రారంభించిన అధికారులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా దీపం -2 పథకం ని తాడిపత్రి పట్టణంలో అధికారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని మౌలానా అబుల్ కలాం షాదీఖానాలో దీపం-2 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రజాక్ వలి, మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ,వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, సరస్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రజాక్ వలి మాట్లాడుతూ దీపావళి కానుకగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు దీపం -2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అక్టోబర్ 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులకు కల్పించిందన్నారు. రేషన్ కార్డు కలిగిన లబ్బిదారులు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు దీపం- 2 పథకం కింద బుక్ చేసిన గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.






## దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకం.. ప్రశంసనీయం

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా జాతీయ ఏకత్వ దినం : ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని ప్రాంంభించిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకం, ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ప్రత్యేకంగా జాతీయ ఏకత్వ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ గారు ప్రసంగించారు. ఆయన మాటల్లోనే... సువిశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనకు ఆదర్శప్రాయం. పోరాటం ఆయన రక్తంలో ఉంది. విజయం ఆయన అడుగుల్లోనే ఉంది. బ్రిటీషర్లు భారత్‌ను విడిచి వెళ్లాక... దేశ రక్షణ, సమగ్రత కోసం ఆయన ఎంతో కృషి చేశారు. సర్దార్ పటేల్ అందరు నేతల్లా ఒకరి ఆదేశాల ప్రకారం నడుచుకునే వ్యక్తి కాదు. అందుకే ఆయనకు ఉక్కుమనిషి అనే గుర్తింపు వచ్చింది.

భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పటేల్ ఉప ప్రధానమంత్రి అయ్యారు. దీంతోపాటు హోంశాఖ, స్టేట్స్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖల బాధ్యతలను ఆయనకు అప్పగించారు. అప్పట్లో రాజుల పాలనలో ఉండే కొన్ని రాష్ట్రాలు, ప్రాంతాలను దేశంలో కలిపేందుకు ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించి సమగ్ర భారతదేశానికి పటేల్ తుది రూపు ఇచ్చారు. సుమారు 550కి పైగా స్వతంత్ర్య రాజ్యాలను భారత్‌లో కలిపి ఐక్య భారత్ నిర్మాణానికి అలుపెరగని కృషి చేశారు. హోంమంత్రిగా శాంతిభద్రతలను పరిరక్షించి అసలైన లౌకిక దేశాన్ని పునర్నిర్మించారు. దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన పటేల్... 1950వ సంవత్సరం డిసెంబర్ 15 న తుది శ్వాస విడిచారని ఎస్పీ గారు తెలిపారు. అనంతరం ఐక్యతాభావం




పెంపొందేలా కార్యక్రమంలో పాల్గొన్న అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.

### ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

అనంతపురం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్యతా పరుగు( రన్ ఫర్ యూనిటీ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్పీ, ఇతర పోలీసు అధికారులు 3.2 కె రన్ లో పాల్గొని సిబ్బందికి ఉత్సాహాన్ని నింపారు. పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ ఈ ఐక్యతా పరుగు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నుండీ ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్, సప్తగిరి సర్కిల్, రాజీవ్ గాంధీ సర్కిల్, సుభాష్ రోడ్డు మీదుగా టవర్ క్లాక్, కోర్టు రోడ్డు, పోలీసు పరేడ్ మైదానం వరకు కొనసాగింది.

### రన్ ఫర్ యూనిటీలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన పోలీసులకు బహుమతులు

రన్ ఫర్ యూనిటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పోలీసు అధికారులు %ఊ% సిబ్బందికి ఎస్పీ గారు బహుమతులు అందజేశారు. పోలీసు అధికారులలో ప్రథమ స్థానం ఒన్ టౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్, ద్వితీయ స్థానం ఏ.ఆర్, ఎస్ ఐ బాబా ఫకృద్దీన్ , తృతీయ స్థానం ఆర్ ఐ కె.రాముడులకు... సిబ్బందిలో ప్రథమ స్థానం వెంకటేష్, ద్వితీయ ఆనంద్, తృతీయ స్థానం సాధించిన శివకుమార్ లకు ఎస్పీ గారు బహుమతులు ప్రదానం చేశారు.

### పాల్గొన్న వారు

ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, సి.ఐ లు రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, శాంతిలాల్, శేఖర్, కౌలుట్లయ్య, రఘు ప్రసాద్, హరినాథ్ , ఆర్ ఐ కె.రాముడు, ఎస్సైలు రాంబాబు, గిరి, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్ , రమేష్ నాయక్, పోలీసు ఆసుపత్రి వైద్యులు వెంకటేష్ ప్రసాద్ ,జిల్లా పోలీసు అధికారుల సంఘం అదహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, ఆనంద్ , సిబ్బంది , తదితరులు



## దోమల నియంత్రణకు ఫాగింగ్ పనులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు సిబ్బంది శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా దోమల నియంత్రణకు ప్రభుత్వ కార్యాలయం వద్ద ఫాగింగ్ కు చర్యలు చేపట్టారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయం, కోర్టు ఆవరణం లో దోమల ఉధృతి నియంత్రణకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు బయట ప్రాంతంలో పాగింగ్ పనులు నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగుకు విస్తృత చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త చెందారం తో పాటు మురికి కాలువలను శుభ్రం చేయిస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల వ్యాప్తి నివారణకు క్రిమిసంహారిక మందులను పిచికారి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య మేస్త్రీలు రామాంజనేయులు, మహేష్, లేపాక్షి, చిన్న రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దీపం 2 పథకం కింద తెల్ల రేషన్ కార్డుదారులకు అందించనున్న ఉచిత సిలిండర్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో తాసిల్దార్ లక్ష్మీ నాయక్, ఎంపీడీవో లక్ష్మీ నరసింహస్వామి, టిడిపి మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ శశాంక్ చౌదరిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వెంకట్ నారాయణ పాపం పల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా విభాగం లక్ష్మీదేవి ,అమ్మ వడ్డే సరళ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తేనీటి విందు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా

### పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ లోని 24 వ వార్డు కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా ఉమ్రా యాత్ర ముగిం చుకొని కదిరి పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఆయన సగృహంలో తేనెటీ విందు ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజర య్యారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా సుస్వాగతం పలకడంతో పాటు దృశ్యాల కప్పి సన్మా నించారు. అనంతరం ఎమ్మెల్యేకు విందు ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రొద్దం బషీర్, రొద్దం నూరి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల60వేల మంది వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి - ఎఐవైఎఫ్

### ఈ నెల 9న విజయవాడలో వాలంటీర్ల ఆవేదన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### ఎమ్మార్వో కార్యాలయంలో కరపత్రాలు విడుదల

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల60వేల మంది వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ నెల 9తేదీన విజయవాడలో వాలంటీర్ల ఆవేదన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శుక్రవారం ఎఐవైఎఫ్ నాయకులు ఎమ్మార్వో కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా వాలంటీర్స్ సేవలు కొనసాగాయి. 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో వాలంటీర్లు కొనసాగిస్తాం పదివేల రూపాయలకు గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చినారు, బాబు మాటకు నమ్మిన వాలంటీర్లకు ప్రభుత్వ ఏర్పడి 100 రోజులు గడుస్తున్న నేటికీ వాలంటీర్ల సమస్య పరిష్కారం కోసం చర్చించలేదు ఇప్పటివరకు ఏడుసార్లు మంత్రివర్గ సమావేశాలు నిర్వహించిన 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లు భవిష్యత్తు పై ఒక్క మాట ప్రస్తావించని పక్షంలో వారి వైఖరి వల్ల వాలంటీర్స్ కు ఆందోళన నేల్కొంది. వాలంటీర్స్ ఉద్యోగ భద్రతకు ఇప్పటి



వరకు చర్యలు కనిపించడం లేదు. ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం వాలంటీర్స్ కు 10,000 రూపాయలు గౌరవేతనం చెల్లిస్తామని ఎన్నికల హామీ ప్రకారం బకాయి పడ్డ నాలుగు నెలల గౌరవ వేతనాన్ని తక్షణమే చెల్లించాలి. రాజకీయ ఓతిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను తిరిగి విధుల్లో కొనసాగించాలి వారి ఉద్యోగ భద్రత మా బాధ్య అంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారి ఆవేదనను ప్రభుత్వానికి నవంబర్ 9న విజయవాడలో జరిగే వాలంటీర్ల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వ కీ తెలియజేయాలని అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ గా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాయదుర్గం తాలూకా 5 మండలాల వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేస్తున్నామని, దానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం రాయదుర్గం మండలం ఎమ్మార్వో కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు నవీన్ తేజ, విజయ్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మృతి

### చెందిన బాలిక అంత్యక్రియలకు రూ.5000 ఆర్థిక సాయం చేసిన టీడీపీ నాయకుడు, అఖిల భారత యాదవ సంఘం నాయకులు కుబేర యాదవ్

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం భైరవానితిప్ప గ్రామానికి చెందిన వడ్డే రాజన్న, పద్మక్క ల కూతురు వడ్డే లక్ష్మి అనారోగ్యంతో బెంగళూరు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం మీడియా మిత్రుల ద్వారా అఖిల భారత యాదవ సంఘం నేత కుబేర యాదవ్ విషయం తెలుసుకొని ఆర్థిక సాయం చేయాలని నిన్నటి రోజు చర్చించడం జరిగింది. అయితే అనారోగ్యం తీవ్రం కావడంతో రాత్రి బాలిక మృతి చెందింది. బాలిక అంత్యక్రియల కోసం ఆయన మీడియా మిత్రుల ద్వారా ఆయన రూ. 5000లను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## సర్పంచ్ డేగల లలితమ్మ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు సర్పంచ్ డేగల లలితమ్మ,జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఫించన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతినేల 1వ తేదీన ఫించన్ల వారికి ఇంటివద్దకే వచ్చి పంపిణి చేయడం సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు, నవీన్,టిడిపి నాయకులు డేగల శ్రీనివాసులు, శివయ్య, మల్లికార్జున, ఓబుళపతి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత గ్యాస్ పంపిణీకి కట్టుబడి ఉన్న తెలుగుదేశం పార్టీ

### - క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద రాజులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానంలో ప్రకారంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని కట్టుబడి ఉండి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేపడుతున్నామని మాజీ మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ క్లస్టర్ ఇంచార్జి ఆనందరాజులు అన్నారు. శుక్రవారం స్థానిక ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నందు తహశీల్దార్ ఫణి కుమార్ అధ్యక్షతన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ ఆనందరాజులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం రాకముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఒకటి నెరవేర్చుకుంటూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధితో ముందుకు సాగుతుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నిధులు సేకరించి వాటి ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి వాడలో నడపడమే చంద్రబాబు ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమన్న, ఈవో ప్రసాద్ కన్వీనర్ కలేకుర్తి, లాలెప్ప, రైస్ మిల్ చంద్రశేఖర గుప్తా, బిటి రమేష్ బాబు, కవిట్ మాబు, అనిల్ చౌదరి, ముజ్జు, ఈరప్ప, వన్నూరు స్వామి, గ్యాస్ ఏజెన్సీ ఆదినారాయణ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాల ఏర్పా టులో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం... ప్రజల ఆగ్రహం.



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భూదానంపల్లి గ్రామ సచి వాలయంలో నేటికీ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలను ఏర్పాటు చేయడంలో సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తు న్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశా రు. సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ, గ్రామ సచివాలయా లలోనూ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఆవిష్కరించాలని ఆదేశాలు ఉన్న, నూతన ప్రభుత్వం ఏర్పడి నాలుగు మాసాలు కావస్తున్న స్థానిక సచివాలయం లో వారి చిత్రప టాలను ఏర్పాటు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నా రని , పల్లె పండుగ కార్యక్రమం సంద ర్భంగా సచివాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ విషయాన్ని సంబం ధిత అధికారులు నాయకులు దృష్టికి తేగా వాటి సిబ్బందికి చిత్రపటాలను తక్షణమే ఏర్పాటు చేయాలంటూ ఆదేశించిన, నిర్లక్ష్యం వహిస్తున్నారనివారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



## నూతన డీఈవోను కలిసిన ఎ.పి.యు.ఎస్ నాయకులు..

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారిగా విచ్చేసినటువంటి శ్రీ ప్రసాద్ బాబు ని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్ )కలిసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియడం జరిగింది.అదేవిధంగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని డివైఈఓ,ఎంఈఓ కార్యాలయాల్లో చాలామంది ఉపాధ్యాయులు కార్యాలయం పనులు చేసుకుంటూ ఉన్నారని ఉపాధ్యాయులకు కార్యాలయాల్లో పనులు చెప్పకుండా కేవలం బోధనకే పరిమితం చేయాలని విన్నవించారు.ఆపార్ లో ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు ఎదురుకొంటున్న సమస్యలు ప్రభుత్వం ధ్రుష్టి కి తీసుకొని పోవాలని ఆపార్ నుండి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు లకు మినహాయించి సచివాలయం వారికి అప్పగించాలని మరియు గత వారం నుండి స్కూల్ అటెండన్స్ యాప్ నందు సెలవులు హెచ్చు తగ్గులు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని మరియు విద్యార్థులు మార్కులు నమోదు లో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలు ఆపస్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సమస్య ల మీద సానుకూలంగా స్పందించారు..కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్యాణి ,ఎర్రిస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు నాయుడు, హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శి అదిశేషు, సీనియర్ నాయకులు భాస్కరయ్య, జిల్లా నాయకులు వరదరాజులు, వెంకటేష్, జూటూరు రమేష్, హరికృష్ణ మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పదవీ విరమణ.. సన్మాన సభ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న రమాదేవి పదవి విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించినట్లు హెచ్ఎం విజయలక్ష్మి తెలిపారు. 34 సంవ త్సరాలుగా ఉపాధ్యా య వృత్తిలో పనిచేస్తూ అక్టోబర్ 30 తేదీన పదవీ విరమణ చేశారన్నారు. శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు రమాదేవి ని ఘన సన్మానం చేశారు. ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులకు న్యాయం చేసారని, పదవి విరమణ తర్వా త ఆమె కుటుంబ సభ్యులతో పాటు సుఖ సంతోషాలతో ఉండాలని తోటి ఉపాధ్యాయులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

## దుర్గంధంలో కాలనీవాసులు

### ఎన్నాళ్ళీ అవస్థలు అంటూ ప్రజల ఆవేదన



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని వాసవి నగర్ లో చెత్తా చెదారాలు, మురుగు నీరు నిల్వ ఉండడం తో పందులు దోమలు స్వైర విహారం చేస్తున్నాయని కాలనీ మొత్తం దుర్గంధ భరితంగా మారిందని కాలనీవాసులు వాపోయారు. జాతీయ రహదారి సమీపా నగల వాసవి నగర్ లో మురుగు కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి మురుగునీరు ముందుకు ప్రవహించక వీధులలో నిలువ చేరుతున్నా యని వీటికి వారనీరు తోడు కావడంతో వీధులు మడుగును కలపిస్తున్నాయని అన్నారు. చెత్తాచెదారాలను బహిరంగ ప్రదేశంలో వేయడం వలన పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని దోమలు పెరిగి రోగాల బారిన పడుతున్నా మన్నారు. ఈ ప్రాంతము దుర్గంధ భరితంగా ఉండడంతో సంచరించడానికి వీలు లేకుండా పోయింద న్నారు. వీధులలో సంచరించాలన్న మురుగునీటిని తొక్కాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కాలనీ వాసుల మురుగునీరు వెళ్లడానికి సరియైన సౌకర్యం లేకపోవడం తో పూర్వ నీరు అంతా స్థానిక రైల్వే ఆవరణ లో విలువ ఉంటుం దని సంబంధిత అధికారులు దృష్టికి తెచ్చిన ఫలితం లేకుండా పోయింద న్నారు. తక్షణమే కాలనీలో నిలో ఉన్న చెత్తాచెదారాలను తొలగించి ఉరుగునీరు తరలించడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### -కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పట్టణంలోని 30 వ వార్డులో శుక్రవారం ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాల అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి అలసత్వం లేకుండా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన కౌన్సిలర్ విజయ్ కుమార్



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పట్టణంలోని 33 వ వార్డు నందలపాడు లో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కౌన్సిలర్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసాని ఇస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ నారాయణస్వామి, భాను, శిల్ప,ప్రసన్న,రామయ్య ,సుధాకర్, రామాంజినేయులు, ఇజ్రాయిల్,భాను పాల్గొన్నారు.

## ఆర్.ఐ గా లక్ష్మీదేవి బాధ్యతలు స్వీకరణ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్గా లక్ష్మీదేవి తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాధితులు చేపట్టారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గతంలో ఈ మండ లంలో వీఆర్వో గా విధులు నిర్వహిం చానని, భూ సమస్య ల పట్ల ఎటువంటి సమస్య ఉన్న. తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతన ఆర్ ఐ కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.






### దీపావళి కానుకగా మహిళలకు

# ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం "దీపం-2" ప్రారంభం

**సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు ఉచిత సిలిండర్లు పంపిణీ : అధికారులు,టిడిపి మండల నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు శుక్రవారం సూపర్ - 6 లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 మండల స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ షేక్ షఫీ, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి వైస్ ఎంపీపీ పుష్పావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ ప్రసాద్ అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, నాయకులు రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు సుధీర్, వన్నూరు స్వామి, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, గ్యాస్ ఏజెన్సీ ఓనర్ శ్రీధర్ తదితరులు ప్రారంభించారు, అనంతరం అధికారులు మాట్లాడుతూ సూపర్ బి6 లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకగా మహిళలకు ఉచిత సిలిండర్ పథకం దీపంబి2 ప్రారంభము ఒక పండగ వాతావరణంలో జరుపుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా అర్హత ఉన్న ప్రతి మహిళకు దీపముబి2 పథకం ద్వారా ఉచితంగా సంవత్సరానికి 3 సిలిండర్ల అందించడం జరుగుతుందని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఒక సిలిండర్ ఉచితంగా అందిస్తారనీ, అలాగే ఉచిత సిలిండర్లు పై ఎలాంటి సమస్యలున్న 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ నాలుగు నెలల కాలంలో మండలంలో టిడిపి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో అభివృద్ధి చేసిన కార్యక్రమాలు స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయడం, మండలానికి మూడు కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టడం, ఎన్నో రోజులుగా సమస్యగా ఉన్న కేజీబీవీ పాఠశాలను డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం అలాగే మండలంలో పెంచిన పింఛన్లు 4000రూపాయలు ప్రతి నెల ఒకటో తేదీ అందించడం, మండల పరిధిలో ఏ గ్రామంలో ఏ అభివృద్ధి పనులు కావాలనీ అడిగి మరీ అభివృద్ధి పనులు చేయగల ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని అన్నారు. బెలుగుప్ప గ్రామంలో ఎల్ఈడి బల్బులు మూడు రోజుల్లో ప్రతిపోల్ కు వేయించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో వాలంటరీ ద్వారా రెండు మూడు రోజుల్లో పింఛన్లు అందించే వారిని, టిడిపి ప్రభుత్వంలో వాలంటరీ లేకున్నా ప్రభుత్వ ఉద్యోగులచే ఒకేరోజు 99% పెన్షన్ అందిస్తున్నామన్నారు. బెలుగుప్ప గ్రామంలో అన్ని కాలనీలలో సమస్యలు ఉంటే తెలిపే విధంగా ఆ కాలనీలో సంబంధించిన అధికారి ఫోన్ నంబర్ రాయడం జరుగుతుందని, సమస్యలు ఉంటే ఆ అధికారికి సమస్యలు తెలిపి, సమస్యను తీర్చుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలానికి బస్సు సౌకర్యం లేక చాలామంది ఇబ్బంది పడుతున్న గత ప్రభుత్వం బస్సులను కూడా వేయించలేకపోయిందని కానీ టిడిపి ప్రభుత్వంలో త్వరలోనే 7 కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండలంలోని మూడు ప్రధానమైనరోడ్ల మరమ్మతుల కోసం 90 లక్షలు నిధులతో టెండర్లు పిలవడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తారన్నారు. మన సీఎం చంద్రబాబు ప్రతి అడుగు ఆలోచన చేసి రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాడు అన్నారు. మన నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆర్థిక మంత్రి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం, బూదుగుమ్మ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకున్నాడని అందులో భాగంగా బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి పంపించడం జరిగిందని, మంజూరైన వెంటనే టెండర్లు పిలిచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నాడని టిడిపి నాయకులు తెలిపారు. అనంతరం అధికారులు నాయకులు కలిసి ఉచిత సిలిండర్లను మహిళ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏపీఓ సూర్య, ఏపిఎం సురేఖ, సీనియర్ అసిస్టెంట్ శర్మ, మహిళా సంఘ సభ్యులు, నాయకులు వీరాంజనేయులు, సునీల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్పూరం ఫ్యాక్టరీలోని ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గం శింగనమల మండలంలోని కర్పూరం ఫ్యాక్టరీలో జరిగిన సంఘటనలో కార్మికులు అస్వస్థతకు గురికావడం చాలా బాధాకరమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించడానికి ఫ్యాక్టరీ యాజమాన్యం వైద్యుల సుచనల మేరకు బెంగళూరు,హైదరాబాద్ మహా నగరాలలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు కార్మికులను వెంటనే తరలించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికుల కుటుంబాలకు అన్ని విధాలుగా బాధ్యత వహించాలని సూచించారు.



### ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రజలు

## సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీఓ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు అనంతపురం ఆర్డీఓ వసంత బాబు, శింగనమల మండల స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి, తహశీల్దార్ సాకే బ్రాహ్మయ్య, ఎంపీడీఓ నిర్మల కుమారి,శింగనమల మండల టిడిపి కన్వీనర్ గుత్తా ఆదినారాయణ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రకటించిన సూపర్ 6 పథకాలలో భాగంగా దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం సంతోషకరమని తెలియజేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 4 వేలు గత 4 నెలలుగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లును ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



**శింగనమల(నార్పల),మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండలం శిద్ధరాచర్ల గ్రామ సచివాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పి1oచారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాకే రామాంజనేయులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాలర్పించారు. పొట్టి శ్రీరాములు అమర్ హై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాకే రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంకోసం ఆత్మార్పణ చేసిన ఆంధ్రుడు "అమరజీవి" శ్రీ పొట్టి శ్రీరాములు. భారతదేశమున భాషాప్రయుక్త రాష్ట్రాలకు సైతము శ్రీకారముచుట్టిన మహానుభావుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని తెలియజేశారు. పొట్టి శ్రీరాములు అసలు సిసలైన గాంధేయవాది అని,గాంధీజీ వలె నిస్వార్థ దేశభక్తుడని అన్నారు. నిరాడంబరుడు, త్యాగశీలి, కార్యదీక్షాపరుడు. తన ఆశయ సిద్ధికి ప్రాణములను సైతము లెక్క చేయని సాహసిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాకే కుల్లాయప్ప ,వార్డు మెంబర్ సావిత్రమ్మ, వీఆర్వో మౌనిక, లక్ష్మి, విలేజ్ సర్వేయర్ శ్రీకాంత్ ,డిజిటల్ అసిస్టెంట్ సురేష్, ఏఎన్ఎం ఫరీదాబాను, అమృతాంజలి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





మహిళలకు ఉచిత సిలిండర్లు పంపిణీ చేస్తున్న అర్బన్, రూరల్ తహశీల్దార్లు హరికుమార్,మోహన్ కుమర్‌లు

## తెల్లరేషన్‌కార్డుదారులందరికీ దీపం-2 పథకం ద్వారా ఉచిత సిలిండర్లు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి ఇంటికి ప్రభుత్వం దీపం -2 పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించడం జరుగుతుందని అనంతపురము అర్బన్, రూరల్ తహశీల్దార్లు హరికుమర్, మోహన్‌కుమర్‌లు తెలియజేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాల్లో దీపం -2 పథకం కింద తెల్లరేషన్ కార్డు దారుల మంజూరైన గ్యాస్ సిలిండర్లను తహశీల్దార్లు హరికుమర్, మోహన్‌కుమర్‌లు మహిళలకు అందచేశారు. వారు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఉచిత సిలిండర్లను సంవతర్సానికి మూడు చొప్పున ఇవ్వడం జరుగుతుందని, తొలుత కార్డుదారుడు డబ్బు చెల్లించి గ్యాస్ తీసుకుంటే ప్రభుత్వం మరలా అదే లబ్దిదారుడి ఖాతాల్లోకి డబ్బును జమ చేస్తుందని తెలిపారు. ఉచిత సిలిండర్ల పంపిణిలో అనుమానాలు ఏవైనా ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెం. 1967కు సంప్రదించాలని వారు తెలిపారు. ప్రజలను వాటిని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర, అర్బన్, రూరల్ సివిల్ సప్లయిస్ డిప్యూటి తహశీల్దార్లు రామకృష్ణ, ఇంతియాజ్ అహ్మద్, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప

## సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఏపీలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో జిల్లా దళిత సంఘాల డిమాండ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణను ఆయా రాష్ట్రాల పరిధిలోనే చేసుకోవచ్చునని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఏపీలో కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్ బంగాల్లో దళిత సంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం దండో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప అధ్యక్షత నిర్వహించారు. సమావేశంలో సీనియర్ దళిత నాయకులు కేపీ నారాయణస్వామి, బికెఎస్ ఆనంద్, ,ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా.రామ చంద్ర, అక్కులప్ప, ఏపీ ఎమ్మార్పీఎస్ రామాంజినేయులులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మాదిగలను వాడుకుని.... అధికారంలోకి వచ్చాక విస్మరిస్తూ కాలయాపన చేస్తూ వచ్చాయన్నారు. ఈ క్రమంలో సీనియర్ దళిత నాయకులు ఆర్జె ప్రకాష్, గిరిధర్, డేవిడ్‌లు ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారని,సుప్రీంకోర్టు చట్టబద్ధమైనదని, రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చునని తీర్పు ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలోఅమలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ చేసే నాయకులు 5 సంవత్సరాలు ఎస్సీ కార్పొరేషన్ మూతపడినా,సంక్షేమ పథకాలు రద్దు చేసినా,ఎస్సీ,ఎస్టీ తీసివేస్తామన్న సందర్భాల్లో స్పందించకుండా ఇప్పుడు మా వల్లే వర్గీకరణ సాధ్యమని చెప్పుకోవడం విడ్డూరమన్నారు. వర్గీకరణ కోసం సీనియర్ దళిత నాయకులు ఎంతో పోరాట ఫలితమని, ఒక్కరి పోరాటం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పామిడి సుంకన్న, కసాపురం దాసు, మండల రమేష్, టైలర్ వన్నూరుస్వామి, సంపత్‌కుమార్, నాగరాజు, గంగ్రాధి, గంగాధర, డి.రవి, ధారా శంకర్, నాగరాజు, ఆర్. చెన్నప్ప, మూర్తి, రామాంజినేయులు, శ్రీకాంత్, ఆర్ఈఎఫ్ ఎండి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో భారీ అవినీతి అక్రమాలు

### సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ కు సిపిఎం వినతి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా గత ఏడాది జరిగిన ఉపాధి హామీ పనుల్లో భారీ అవినీతి అక్రమాలు చోటుచేసుకుని ప్రజాధనం పక్కదారి పట్టిందని, విజిలెన్స్ చేత సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి చెన్న రాయుడు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కోరారు. దీపం 2.0 పథకం లో భాగంగా ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు సంబంధిత వినతి పత్రాన్ని వారు అందజేశారు. సందర్భంగా మధుసూదన్, చెన్న రాయుడు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత 2023 ఏప్రిల్ ఒకటి నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి పనుల్లో భారీ అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు సామాజిక తనిఖీ బృందం ప్రజా వేదిక దృష్టికి తీసుకువచ్చిందని తెలిపారు. అయితే అధికారులు నామమాత్రంగా రికవరీ కి ఆదేశాలు జారీ చేసి చేతులు దులుపుకున్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ పనుల్లో జరిగిన భారీ అవినీతి అక్రమాల పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనుల్లో రూ.78లక్షల అవినీతి జరిగినట్లు సామాజిక బృందం తేల్చిందని చెప్పారు. అయితే డ్వామా పీడీ సలీం భాష, విజిలెన్స్ అధికారి రమణారెడ్డి తూతూ మంత్రంగా విచారణ జరిపి రూ 9 లక్షల రికవరీకి ఆదేశించడం వారిని కాపాడే ప్రయత్నంలో భాగమేనని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కూలి పనులకు వెళ్లకుండానే వెళ్ళినట్లు మస్టర్లు సృష్టించి రూ



లక్షల్లో ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించినట్లు వివరించారు. ఫారం పాండ్ పనుల్లో భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు తెలిపారు. పనులు జరగకుండానే జరిగినట్లు రికార్డులు, ఎం బుక్కులు సృష్టించి ఉపాధి నిధులు కాజేశారని చెప్పారు. ఎప్పుడో రెండేళ్ల క్రితం చేసిన పాత పారం పాండ్ పనులు చూపించటం ఏమిటని గ్రామసభల్లో సైతం కూలీలు ఉపాధి సిబ్బందిని నిలదీసినట్లు తెలిపారు. ప్రజా వేదిక అధికారులు మాత్రం అవినీతి ఉపాధి అధికారులు, సిబ్బందిని వెనకేసుకు రావడం లో ఆంతర్యం ఏమిటో మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు అంతు పట్టడం లేదని చెప్పారు. తక్షణమే ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ చేత సమగ్ర విచారణ కు ఆదేశించాలని కలెక్టర్ వినోద్ కుమార్ ను కోరారు. అడ్డంగా దోచేసిన ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేయాలని, నిజా నిజాలు నిగ్గు తేల్చి అక్రమాలకు పాల్పడిన ఉపాధి అధికారులు సిబ్బందిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సీనప్ప తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల పక్షపాతి ఏఐటీయూసీ

### - 105వ ఆవిర్భావ దినోత్సంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కార్మికులకు ఏ కష్టమొచ్చినా.. వారికి అండగా పోరాటం చేస్తూ సమస్యలను పరిష్కరిస్తూ కార్మిక వర్గానికి పక్షపాతిగా ఏఐటీయూసి నిలుస్తోందని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి పేర్కొన్నారు. ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవంను శుక్రవారం నగరంలో అన్ని యూనియన్ కార్యాలయాలు, స్టాండ్లు వద్ద నిర్వహించారు. అనంతరం నగర పాలక సంస్థ కార్యాల యం నుండి టవర్ క్లాక్ సర్కిల్ వరకూ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ దేశానికి బ్రిటీష్ వారి నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడం కోసం 1920 అక్టోబర్ 31 న ముంబాయ్ నగరంలో ఏఐటీయూసీ అవిర్భవించిందని పేర్కొన్నారు. ఒక వైపు స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ ఇంకోవైపు కార్మిక చట్టాలను సాధించిన దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. 105 ఏళ్ల ఏఐటీయూసీ చరిత్రలో ఎన్నో పోరాటాలు... ఎన్నో విజయాలు సాధించడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి వి.కె కృష్ణుడు, నగర అధ్యక్షులు జి.చిరంజీవి,జిల్లా ఆఫీస్ బేరర్లు సి.రాజు, మల్లికార్జున, శ్రీనివాసులు,నాగవేణి, ఇబ్రహీం పాల్గొన్నారు.

## కరువు మండలాల ప్రకటనలో ఉమ్మడి అనంత జిల్లాకు అన్యాయం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కరవు మండలాల ప్రకటనలో ఉమ్మడి అనంతపురము జిల్లాకు అన్యాయం జరిగిందని వైసీపీ వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు నెలల నుంచి రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ ఖరీఫ్‌లో సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో పంటలన్నీ దెబ్బతిన్నాయన్నారు. ముంగారులో వేసిన రైతులు మాత్రమే పంటలను నిలుపుకున్నారన్నారు. జిల్లాలో 7 మండలాలు, సత్యసాయి జిల్లాలో 10 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకోవడం భావ్యం కాదన్నారు. తక్షణం ఉమ్మడి అనంతలోని 63 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. కరువు మండలాల ప్రకటన విషయంలో ప్రభుత్వం తీసుకున్న ప్రామాణికాలు రైతులను దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు 45.72 మీటర్లు ఉంటే సుమారు 195 టీఎంసీలు నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలా కాకుండా ప్రాజెక్ట్ ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేయడం వల్ల గరిష్టంగా 115 టీఎంసీలు మాత్రమే నిల్వ అవుతుందన్నారు. ఇదే జరిగితే పోలవరం వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. తక్షణం పోలవరం ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లతోనే నిర్మిస్తామని ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

## ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని స్థానిక సప్తగిరి సర్కిల్లోని చర్చి వద్ద ఉన్న ఆటోడ్రైవర్స్ యూనియన్ స్టాండ్ వద్ద ఏఐటీయూసీ 105 అవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆటోయూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.మల్లికార్జున జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ ఏఐటీయూసీ పోరాటాలను, విజయాలను ఆటోడ్రైవర్లకు వివరించారు. ఆటోడ్రైవర్లు కు ఏ సమస్య వచ్చినా ఏఐటీయూసీ అండగా పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేష్ గౌడ్,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిరాజు,జిల్లా ఆఫీస్ బేరర్లు కృష్ణ నాయక్ ,దుర్గాప్రసాద్ ,నాగేంద్ర ,నాగరాజు, కేకే కాలనీ నరేంద్ర,పామిడి వలి ,నాగరాజు, రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ సిద్ధ ,శ్రీనివాసులు,మహిళా ఆటో యూనియన్ భాగ్యలక్ష్మి ,అస్మత్ పెద్ద ఎత్తున ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.



## ఉచిత సిలిండర్ల పంపిణితో పేద, మధ్య తరగతి ప్రజలపై తగ్గిన ఆర్థిక భారం

### పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సుపర్ సిక్స్ హామీల్లో భాగంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు ఉచితంగా ముడు సిలిండర్ల పంపిణితో పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం తగ్గిందని పద్మశాలి సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం 10వ డివిజన్‌లో టిడిపి నాయకులు, మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పోతుల లక్ష్మినరసింహులు మాట్లాడుతూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతున్న మహెూన్నత వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఎప్పుడు అని ప్రశ్నిస్తున్న వారికి నేడు సమాధానం ఈ పథకం సమాధానం అన్నారు. ప్రతి తెలుగు వారికి, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. సిలెండర్ బుక్ చేసిన వెంటనే ఇంటి వద్దకు సిలెండర్ కు డబ్బును చెల్లించిన 48 గంటలలో మన అకౌంట్ లోకి నగదు జమ కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుల రాజేశ్వరి, మంజునాథ్, వడ్ల భావన, వెంకట లక్ష్మి, పెద్దక్క, అమీదా, మాబున్ని, సుబ్బరత్న, మేడిశెట్టి లక్ష్మీదేవి, బాగ్యమ్మ,ప్రభావతి, రామలింగమ్మ, కృష్ణవేణి,గోపాల్, నారాయణ స్వామి, ఖాజా హుస్సేన్, అంజి, రఘురామయ్య, కుల్వంత్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియారిటీ జాబితాలో లోపాలు సవరించాకే పదోన్నతులు చేపట్టాలి : ఏపీటీఎఫ్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**



ఏ పి టి ఎఫ్ అనంతపురం జిల్లా శాఖ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి శ్రీ బి నరసింహులు ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల సమస్యపై జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఏం ప్రసాద్ బాబు కి ప్రాతినిధ్యం చేస్తూ వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల కొరకు విడుదల చేసిన సీనియార్టీ లిస్టులో అనేక తప్పులు అనగా రిటైర్డ్ అయిన వారు, మరణించిన వారు బదిలీ అయిన వారి పేర్లు కూడా జాబితాలో ఇంకా ఉన్నాయని, వివిధ పోస్టులకు అర్హత సాధించిన వారి వివరాలు ఎస్ ఆర్ లో నమోదు చేసినప్పటికీ సీనియార్టీ లిస్టులో వారి పేర్లు రాలేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీలలో ఉన్న వివిధ పోస్టుల ఖాళీల వివరాలను ఇంతవరకు ప్రకటించలేదు. పై సమస్యలపై జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల నుండి అనేక అభ్యంతరాలు లేవనెత్తడం జరిగింది. అలా చేయని యెడల అనేకమంది సీనియర్ ఉపాధ్యాయులు ప్రమోషన్ కోల్పోయే ప్రమాదం లేకపోలేదని, సత్వరమే సీనియార్టీ లిస్టులో ఉన్న అన్ని రకాల అభ్యంతరాలను లోపాలను సవరించాకనే సీనియార్టీ లిస్టులు విడుదల చేసి పదోన్నతులు చేపట్టాలని అధికారులను కోరారు. అపార్ కష్టాలు ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన అపార్ రిజిస్ట్రేషన్ విషయమై పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఆధార్ వివరాల మేరకు యు డైస్ లో ఆన్లైన్లో అప్లోడ్ కావడం వల్ల ఆధార్ లోను యుడైస్ లోను విద్యార్థుల పేర్లు ఒకే రకంగా ఉన్నప్పుడు పాఠశాలలోనే అడ్మిషన్ రిజిస్టర్ లో సవరణ చేయాలని అధికారులు తెలపడం వల్ల భవిష్యత్తులో అడ్మిషన్ రిజిస్టర్ సవరణ చేస్తే అనేక ప్రమాదాలు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ల కోసం సచివాలయాలు ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ పొందడం అనేది ఎంతో ఏ ప్రయాసలతో కూడుకుని ఉందన్నారు. ఈ విషయాలను అధిగమించడానికి పాఠశాల స్థాయిలోనే ఆధార్, డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్ జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అపార వల్ల విద్యార్థులకు బోధించాల్సిన సిలబస్ వెనుకబడిపోతుందని ఇలా కొనసాగితే ఎఫ్ ఏ 2 పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయడం చాలా ఇబ్బంది అవుతుందని దీని నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు నివ్వాలని, ఈ అప్డేట్ కార్యక్రమం సచివాలయాలకి అప్పగించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, సయ్యద్ సిరాజుద్దీన్ కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి, రమణ జిల్లా నాయకులు కలీముల్లా ఇందాదు ఉల్లా నస్రుల్లా తిప్పేస్వామి రామ్మూర్తి హిమగిరి ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.